22/11/55

Reg No. 45 Estd: 1925
GOLKONDA PATRIKA HYDERABAD

సంపుటి: 8 సంచిక: 281
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: మంగళవారం
22—11—1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

గోలకొండ పత్రిక

100556 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ:

1 61వరకు విశాలాంధ్రవద్దు

రాయలసీమ సంక్షేమ కాంగ్రెస్ అభ్యర్థన

కర్నూలు, నవంబర్ 21: రాయలసీమ సంక్షేమ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేడు ఇక్కడజరిగిన సభలో ఆరుచేలకుపైగా ప్రజాపాల్గొన్నది. ఇందు 1961 వరకు విశాలాంధ్రమాట ఎత్తరాదని ఫజలీ కమిషన్ సిఫారసులనే అమలుపరచాలని కోరబడినది.

ఈసభలో ఆమోదించిన తీర్మానప్రతులు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీఢేబర్ కేంద్రమంత్రి పండిత్‌పంత్ ప్రధానిచెహ్రూ మొదలగు అధిష్ఠానవర్గ నాయకులకు పంపబడినవి.

బొంబాయి నగరంలో అరాజక చర్యల విజృంభణ

కమ్యూనిస్టులు, ఇతరవామపక్షీయులసమ్మె పిలుపుకారణంగా

పోలీసుల కాల్పులో 10 మంది మరణం

215 మందికి గాయాలు

బొంబాయి, నవం 21

బొంబాయి నగరాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఉంచినందుకు, మహారాష్ట్రంలో చేర్చనందుకు నేడు వామపక్షాలు ప్రారంభించిన సమ్మె వికృతరూపాన్ని దాల్చి దారుణమైన ఫలితాలు కలిగినవి.

నేటి కల్లోలాలలో పోలీసుల కాల్పులకు పదిమంది మరణించారు. 215 మంది గాయపడినారు. 56 గురు తుపాకి గుండ్లవల్ల గాయపడినారు. పదిహేను మంది పోలీసులు ఇందు కొందరు ఆఫీసర్లుగూడా కలరు. ప్రదర్శకులు రాళ్ళు రువ్వడంవల్ల గాయపడినారు.

బొంబాయిని ప్రత్యేక నగర రాష్ట్రంగా చేయడంవల్ల ఈ దుష్ఫలితాలు బయలుదేరక తప్పినదికాదు. పెరల్‌లో 'ఉద్రేకపూరితమైన ప్రజలు బస్సుల తగులపెట్టినది. జాకబ్ సర్కిల్‌లో ఒక పోలీస్ చౌకీకి నిప్పంటించబడినది. బొంబాయి నగరపు అన్ని ప్రాంతాలలోను పరిస్థితులు తీవ్రరూపాన్ని దాల్చినవి పోలీసులు పలుచోట్ల లాఠీఛార్జి చేశారు.

బొంబాయి ఉత్తర భాగంలో హింసా చర్యలు విజృంభించినవి. వామపక్షాలవారు సమ్మెను విజయవంతం చేయాలనే తలంపుతో తీవ్ర చర్యలకు దిగారు. పెరల్ ప్రాంతంలో రెండు ప్యాసింజర్ బస్సులు తగులబెట్ట బడినవి. విదక్షణా రహితంగా రాళ్ళురువ్వబడినవి. కార్మిక ప్రాంతాలకు పోలీసు పార్టీలు పంపబడి మధ్యాహ్నం వరకు పరిస్థితులు చాలావరకు అదుపులోకి తేబడినవి. నేటి ఉదయంనుండీ సమ్మెదారులు అన్నివీధుల తిరుగుతూ కార్మికుల సమ్మెలో చేరవలసిందిగా బలవంత పరచారు. వినని వారిపై తిరుగబడినారు. ప్రమాద సూచనలుఉన్నందున దుకాణాలు వ్యాపార సంస్థలుమూసివేయబడినవి. సమ్మెదారులు ట్రామ్‌లు బస్సులు కొనకు రైళ్ళపై గూడా రాళ్ళు రువ్వారు. పోలీసులు నూరుమందిని ఈసందర్భంలో అరెస్టు చేశారు.

నేటిసమ్మెకు బాధ్యులగు వామపక్షీయులు కమ్యూనిస్టులుఇదిప్రశాంతముగా జరుగగలదని ప్రకటించియుండిరి. కాని పరిస్థితులు వీరిఅదుపులో లేకపోయినవి. ఈతీవ్రవాదులు నగరములోని మహారాష్ట్రులను ఉద్రేకపరచి ఈనగరంకొరకైమహారాష్ట్రులు జీవన్మరణ సమస్యగా పోరాడాలని బొంబాయి రాజధానిగా సంయుక్త మహారాష్ట్రాన్ని సాధించాలని రెచ్చగొట్టారు. సాయుధ పోలీసులు నగరవీధు లంతటా కాపలాకాస్తూ పరిస్థితుల అదుపులోనికి తెచ్చారు. ఉన్నతపోలీస్ అధికారులంతా నగరమును ప్రశాంతపరచుటకు కృషిచేస్తున్నారు. వామపక్షీయులు ప్రారంభించిన ఈ సమ్మెకు వాస్తవంలో సాధారణ ప్రజలసానుభూతి లభింపలేదు.

బొంబాయి ఉత్తరభాగంనుండి కల్లోలం దక్షిణ భాగానికి వ్యాపించినది. ఫోర్డులోని ప్లోరా ఫోంటెన్ ప్రాంతం ఒకయుద్ధరంగంగా మారినది. సమ్మెదారులు రాళ్ళురువ్వగా పోలీసులు లాఠీఛార్జీచేశారు. బాష్పవాయు బాంబులను ప్రయోగించారు. ట్రాములు,బస్సులు,రైళ్ళన్నీ ఆపబడి ఫ్యాక్టరీలు మూసివేయబడినారు. మధ్యాహ్నంవరకుదాదాపు 400 మంది అరెస్టుచేయబడినారు మధ్యాహ్నం రెండుగంటలకుపరిస్థితి ఇంకా చెడిపోవడంతో పోలీసులు కాల్పులు జరిపారు.

బొంబాయి ప్రభుత్వ ప్రకటన ఇలా తెలుపుతున్నది:

తామిచ్చిన సమ్మె పిలుపును పురస్కరించుకొని కమ్యూనిస్టులు సోషలిస్టు కార్యకర్తలు మిల్లులు తదితర సంస్థలను మూయించివేయుటకు వీధులలో బయలుదేరారు. నీటిని మూయించుటకై బలప్రయోగాన్ని చేశారు. ఎనిమిదిబస్సులు, ఒకలారీ ఒక పోలీసుచౌకీ, ఒకప్రైవేటుకారు తగులబెట్టబడినవి. ఆరుగురుపోలీసు ఆఫీసర్లు, 9 మంది కానిస్టేబుల్స్, 19 మంది హెూంగార్డులు ఈ ఘర్షణలో గాయపడినారు. 142 మంది ప్రజలు గాయపడినారు. పోలీసులు 155 మందిని అరెస్టుచేశారు.

నేటిమధ్యాహ్నంపార్లమెంటు ఉభయసభలసమావేశంలో ప్రసంగిస్తూ తను అభీష్టానుగుణంగా తమ ప్రయోజనాలన్నిదేశాలవారు పరిరక్షించుకొనవచ్చునని తెలిపారు.

"అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి రష్యాప్రజలు యుద్ధాన్ని సాధనగా తీసుకొనరు. ఈకారణంవల్లనే అన్ని సమస్యలు శాంతియుతంగా సంప్రదింపుల ద్వారా పరిష్కారం కావాలని మేము కోరుతున్నాము." అని అన్నారు.

నిన్న భారత ప్రభుత్వం యిచ్చిన విందులో తామిచేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశం విఫలమైనను రష్యా నిరాయుధీకరణ మొదలగు సమస్యల సంప్రదింపుల ద్వారానే పరిష్కరింప తలుస్తున్నదని తెలిపారు బుల్గానిన్.

వీరు ఇంకా ఇలాప్రసంగించారు:

అణుఆయుధాలనిషేధంగా ఆయుధాల తగ్గింపుపై భారతదేశ విధానాన్ని రష్యాసమర్థిస్తున్నది. సైన్యం మరియు ఆయుధాలపై వెచ్చించే ధనాన్ని శాంతియుత ప్రయోజనాలకు అభివృద్ధికి వినియోగింప దలుస్తున్నది. ఉభయదేశాల విదేశాంగ విధానాలలో ఎన్నో అంశాలు ఒకే విధంగా ఉన్నవి. ఒకే ఆశయాల సాధనకై ఈ రాజ్యాలు పురోగమిస్తున్నవి. మనదేశాల అంతరంగిక జీవితంలోగూడా చాలా సామ్యతలుకలవు."

నేడు మనం నివశిస్తున్న యుగం గొప్పమార్పులను శాస్త్రీయ పరిశోధనలను తెలికి తెస్తున్నది. మానవాళికై భౌతికంగా శాస్త్రీయంగా సాధింపవలసినవి చాలాకలవు. అభివృద్ధి పథంలో పురోగమిస్తున్న చరిత్రను వెనక్కుత్రిప్ప ప్రయత్నించే అభివృద్ధినిరోధకుల ప్రయత్నాలను గూడా ఒకకంట కనిపెట్ట వలసి ఉన్నది. సైన్యపురోభివృద్ధిని ప్రపంచ ప్రజ వినాశానికి వినియోగింప నివ్వరాదు. సోవియట్ ప్రభుత్వం ప్రజలు తమ బాధ్యతల గుర్తించి ప్రపంచశాంతికి అభివృద్ధికై కృషి జేస్తున్నారు.

ఈవిషయంలో ఇండియా సోవియట్ ప్రజలు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలుభిన్నమైనవికావు. శాంతిపరిపోషణకు భారతదేశము చేస్తున్న కృషికిరష్యా చాలా విలువ ఇస్తున్నది. ఇండో-చైనా, కొరియాలలో శాంతిస్థాపనకు భారతదేశం అధికంగా తోడ్పడింది. సమితిలో ప్రజాచైనాకు లభింపవలసిన అర్హస్థానాన్ని ఇప్పించుటకు భారతదేశము గట్టికృషి చేస్తున్నది. ఆసియాఆఫ్రికా దేశాల తాలిమహాసభను జరిపి భారతదేశం ఈప్రాంతాల ప్రజా వాణిని వినిపింపజేసి మార్గదర్శకత్వాన్ని వహించింది. పంచశీలసూత్రాలపైనే ఇండియా-సోవియట్ దేశాల సంబంధాలు ఆధారపడి ఉన్నవి వివిధన్నమైన సాంఘిక, రాజకీయ విధానాలు కలిగిఉన్నప్పటికి సహజీవనం, శాంతియుత స్నేహపూర్వక సహకారం సాధ్యమని భావిచాటుతున్నవి. మిగతా ప్రపంచానికి భారతదేశం వలెనే సోవియట్‌రష్యాసైనిక కూటములను వ్యతిరేకిస్తున్నది.

రాధాకృష్ణన్ ప్రసంగం

భారతఉపరాష్ట్రపతి డా॥రాధాకృష్ణన్ సోవియట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నికిటా క్రుశ్చేవ్‌ల నాహ్వానిస్తూ సోవియట్ దేశపు శాంతిసృష్టికి భారత ప్రభుత్వము సంపూర్ణ సహకారాన్నిఇవ్వగలదని తెలిపారు. దూరప్రాచ్య, మధ్యప్రాచ్యముల పరిస్థితిని ప్రస్తావిస్తూ అక్కడఆయుధాలఉత్పత్తిలో పోటీ జరుగుతున్నదనీ పరిస్థితులు ప్రమాదపు కొన్నితావులలో ఉత్కృష్టముగా ఉన్నవని పరిస్థితులంకొంత చెడిపోనివ్వరాదనీ శ్రీ రాధాకృష్ణన్ అన్నారు. పరిస్థితులు ఇంకా చెడిన యుద్ధం ప్రజ్వరిల్లి దానిఫలితాలు తీవ్రవినాశానికి కారకములు కాగల

[4వ పేజీ చూడుడు]

శాంతియుతసహజీవనమే రష్యా ఆశయం

ప్రతి దేశానికి స్వతంత్రమైన జాతీయ విధానాన్నవలంబించుకొనేహక్కుగలదని

పార్లమెంటు ఉభయ సభల సమావేశంలో బుల్గానిన్ కృశ్చేవ్‌ల ప్రసంగాలు

కొత్తఢిల్లీ, నవంబర్ 21

స్వతంత్రమైన జాతీయాభివృద్ధికి అన్నిదేశాల ప్రజలకు హక్కుగలదన్న సూత్రంపైననే సోవియట్ విదేశాంగ విధానం ఆధారపడిఉన్నదని నేడు సోవియట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ నేడిక్కడ వివరించారు.

సత్వర విశాలాంధ్రకు కర్నూల్ వ్యతిరేకత

హైదరాబాద్, నవం 21

హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు శ్రీనరసింగరావుగారికి కర్నూలు పట్టణ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఒక టెలిగ్రామ్ ద్వారా గత సాయంత్రం కర్నూలులో బ్రహ్మాండమైన సభ జరుపబడి 1961 తర్వాతనే విశాలాంధ్ర ఏర్పరచబడవలెనని తీర్మానింపబడినటుల తెలిపారు.

ఈ సమావేశంలో కర్నూలు ప్రజలు సత్వర విశాలాంధ్ర నిర్మాణానికి అనుకూలంగా లేరని 1961 లోగా రాయలసీమ ప్రాంతం అభివృద్ధిచెంది ఆతర్వాత ఏర్పడవలెనని లేనిచో ఈ ప్రాంత అభివృద్ధికి భంగం కలుగగలదన్న అభిప్రాయాల వ్యక్తపరచారని తెలుపబడుతున్నది. (ఎ-ఎన్-ఎస్

మహారాష్ట్ర కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ.ల రాజీనామా

110 మందికి పైగా

బొంబాయి, నవం 21

బొంబాయి శాసన సభ యొక్క వందమంది మహారాష్ట్ర కాంగ్రెసు సభ్యులు, కౌన్సిల్ యొక్క పదిమంది మహారాష్ట్రకాంగ్రెస్ సభ్యులు అసెంబ్లీమరియుకౌన్సిల్‌లోని తమ స్థానాలకు రాజీనామాల నివ్వజూపుతూ మహారాష్ట్ర పి.సి.సి. అధ్యక్షునికి లేఖల అందచేశారు.

ఈ రాజీనామాల ఇచ్చిన వారిలో బొంబాయి నగరానికి చెందిన ఆరుగురుసభ్యులు కలరు. ఈ సమాచారాన్ని నేడు మద్యనిషేధ డిప్యూటీ మంత్రి వెల్లడిచేశారు.

యు.పి.ఐ

జనరల్ ఎన్నికలకై కాలనిర్ణయం

ఎస్.ఆర్.సి. నివేదిక నిర్ణయం తర్వాతనే

న్యూఢిల్లీ, నవం 21

వచ్చే జనరల్ ఎన్నికలకై ప్రభుత్వము ఇంకా ఎట్టి కాలాన్ని నిర్ణయించలేదనీ ఎన్నికల టయిమ్ టేబుల్ నిర్ణయంచేయుటకు ముందుగా ఎస్.ఆర్.సి. నివేదికపై నిర్ణయము తీసుకొనబడ వలసిఉన్నదని న్యాయమంత్రి సి.సి. బిశ్వాస్ నేడు రాజ్యసభలో తెలిపారు.

వచ్చే జనరల్ ఎన్నికలకు ఎంత ఖర్చుకాబోయేది అంచనావేయబడుతున్నదని వీరు అన్నారు.

యు-పి-ఐ

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తీరుతుంది

ప్రజాభిప్రాయాన్ని ఎవరూ కాదనిపోలేరని డాక్టర్ చెన్నారెడ్డిగారి ఉద్ఘాటన

హయిద్రాబాద్, నవంబర్ 21

తెలంగాణాలో ప్రజ ఏకగ్రీవముగా ప్రత్యేకరాష్ట్రాన్ని కోరుతున్నదని ప్రజాభిప్రాయాన్ని కాదని కాంగ్రెస్ హైకమాండ్ విశాలాంధ్రను ఏర్పరచబోదన్న తమ విశ్వాసాన్ని డాక్టర్ చెన్నారెడ్డిగారు పునరుద్ఘాటించారు నేడు.

తెలంగాణా యావత్ ప్రజ విశాలాంధ్రను వ్యతిరేకిస్తున్నదనడానికి నిదర్శనం ఈ ప్రాంతపు నియోజకవర్గములో నైనా ఈ సమస్యపై ఎన్నిక జరిపి ఫలితాన్ని చూచుకొనవచ్చునని శ్రీ రెడ్డిగారు సవాల్ చేశారు. ప్రస్తుత శాసనసభకు ఈ ప్రధానసమస్యపై నిర్ణయంతీసుకొనే అర్హత లేదన్నారు.

ప్రత్యేక తెలంగాణ లేక సత్వర విశాలాంధ్ర సమస్యపై ప్రజాభిప్రాయాన్ని గ్రహించుటకు తెలంగాణా ప్రాంతంలోని ఏ నియోజకవర్గంలో నైన సమోనాగా ఎన్నికలు జరిపించిన చాలునని రాష్ట్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి గారు సూచించారు.

రోమ్‌లో జరిగిన ఆహార వ్యవసాయ సంస్థ మహాసభలో పాల్గొని నేడు నగరానికి తిరిగివచ్చిన డాక్టర్ రెడ్డిగారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ప్రజలప్రజాస్వామిక వాంఛకువిరుద్ధంగా తెలంగాణాప్రజలపైకాంగ్రెస్‌హైకమాండ్ విశాలాంధ్రను రుద్దదనితమకు పరిపూర్ణ విశ్వాసం కలదని ప్రకటించారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటి తీర్మానం తెలంగాణా ప్రజ వరించిననే విశాలాంధ్ర ఏర్పడవలెనని తెలుపుతున్నదని అన్నారు వీరు.

శ్రీ చెన్నారెడ్డిగారు తమనుకోరే పక్షంలో తమ అసెంబ్లీ స్థానానికి రాజీనామాఇచ్చి ఈ సమస్యపై తిరిగి పోటీచేయగలమని అన్నారు.

శ్రీ రెడ్డిగారు ఇంకా ఇలా తెలిపారు.

తెలంగాణాప్రజాభిప్రాయాన్ని గమనించుటకు ఇతర పద్ధతులుగూడా కలవు. రాష్ట్రపు ప్రధాన రాజకీయ సంస్థఅగు కాంగ్రెస్ ఈ సమస్యపై తన అభిప్రాయాన్ని స్పష్టపరచినది. తెలంగాణాలోని వివిధ ప్రజా సంస్థల ప్రతినిధులఅభిప్రాయాలగూడా సరియగు విధంగా గ్రహింపవచ్చును- తెలంగాణా ప్రజాభిప్రాయాన్ని గ్రహించుటకు కాంగ్రెస్ హైకమాండ్ ప్రతినిధి హయిద్రాబాద్‌కు వచ్చినచాలును. పి. సి. సి. మరియు తదితరులు ఎస్. ఆర్. సి. సిఫారసుల సమర్థిస్తుండటాన్ని విశాలాంధ్రవాదులు తప్పుడువిధంగా వ్యాఖ్యానించారు. తెలంగాణా ఆంధ్రుల ఏకీకరణకు సూత్రప్రాయంగా వీరుఅంగీకరించారని అంటున్నారు. ఇది సత్యదూరమైనది. ఎస్. ఆర్. సి. సిఫారసుల మేము ఆమోదించడంలో విశాలాంధ్రను ప్రత్యేకంగాగాని లేక పరోక్షంగా గాని అంగీకరించినటులకాదు, ఎస్. ఆర్. సి. చేసిన సిఫారసులలో అయిదుసంవత్సరాల అనంతరం అనగా 1961లో ఎన్నుకోనబడే శాసనసభ్యులు మూడింట రెండువంతుల మంది విశాలాంధ్రను కోరిన ఏర్పరచవచ్చునని స్పష్టంగా కలదు. ఎస్. ఆర్. సి. సిఫారసుల బలపరుస్తున్నామంటే అందు సూచింపబడిన కార్యక్రమ విధానాన్ని బలపరుస్తున్నామన్న మాట. నేడుగూడా దీనిని ఆచరణలో పెట్టి చూడవలెననే కోరుతున్నాను.

తెలంగాణా రాష్ట్రాన్ని ఏకగ్రీవముగా అన్నివర్గాలప్రజలు బలపరుస్తున్నారు. పరిస్థితులు ఇట్టి ఆవశ్యకతను కల్పించినవి. తెలంగాణాను నమర్తిస్థా ముందుకువచ్చిన సంస్థలు మరియు వ్యక్తులకు నా హృదయపూర్వక అభినందనలు. కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ గూడా ప్రజాభిప్రాయాన్ని గమనింపవలచి హయిద్రాబాద్ ప్రజలకు వారి అభిప్రాయముల వ్యక్తంచేసే అవకాశాన్ని ఇచ్చినది. ప్రజలు శాంతియుతంగా తీర్మానాలు, సభలు, సమావేశాలు ప్రదర్శనల రూపంలో తమఅభిప్రాయాన్ని స్పష్టీకరించవచ్చును. యీ సమస్యపై భిన్నాభిప్రాయము గల వారు ప్రజాభిప్రాయాన్ని శాంతియుతంగా వ్యక్తంచేసే అవకాశాన్ని ఇవ్వాలి. (విశాలాంధ్రవాదులు) అవరోధాలు కలిగింపరాదనీ ప్రజాస్వామికపద్ధతి ప్రకారమే తెలంగాణా లేక విశాలాంధ్ర సమస్య తేల్చబడగలదని సూచిస్తున్నాను.

ఎస్. ఆర్. సి. సిఫారసులు మరియు వానిపైకాంగ్రెస్ వర్కింగ్ కమిటి ఇచ్చిన సలహా పరిస్థితుల తీవ్రం చేసినది. ఇట్టి ప్రధానమైన సమస్యపట్ల ప్రజలలో ఎక్కువ సందలనం ఆసక్తి కాన్పించడం సహజం. నేడు దేశముందు ఏర్పడిన పరిస్థితి జాతి మరియు రాష్ట్ర రాజకీయ నాయకత్వమునకు పరీక్ష వగటిది. వర్కింగ్ కమిటి ఈ విషయమై సలహాఇచ్చినదేకాని వేరుకాదు తుది నిర్ణయం ప్రజాభీష్టానికి అనుగుణంగానే ఉండగలదు. దేశ సరియైన మార్గమని నేను భావిస్తున్నాను.

ఉభయ నగరాల్లో 12 రోజులపాటు 144వ సెక్షన్

హైద్రాబాద్, నవం 21

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ విషయంలో హైద్రాబాద్, సికింద్రాబాదు నగరాల్లో వివిధ రాజకీయ కార్మిక మరియు తదితర సంస్థల కార్యకలాపాల ఫలితంగా ప్రజా శాంతికి భంగం కలిగే అవాంతర పరిస్థితి ఏర్పడిందని భావించడం దృష్ట్యా 1955 నవంబరు 22వ తేదీ ఉదయం 6 గంటల మొదలు 1955 డిశంబరు 4వ తేదీ ఉదయం 6 గంటల వరకు అనగా 12 రోజుల వరకు ఉభయనగరాల్లో రేగింపులు బహిరంగసభలు మున్నగువాటిని నిషేధిస్తూ ఉభయ నగరాల జిల్లా మేజిస్ట్రేట్లు 144 సెక్షన్ క్రింద ఉత్తర్వులు జారీ చేశారు.

బిదర్ ప్రజల వాంఛ

హైకమాండుకు తెలిపి రాయబారవర్గం తిరుగిరాక

బిదర్, నవం 21

బిదర్ జిల్లా భవిష్యత్తును గురించి హైకమాండుతో ప్రజల అభీష్టాన్ని తెలుపడానికి ఢిల్లీకి వెళ్ళిన కర్నాటక ఏకీకరణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. వి. బిజప్ అతనితోపాటుగా రాయబార వర్గంవారు ఇక్కడికి తిరిగి వచ్చారు.

బిదర్‌ను మూడు భాషాప్రాంతాలుగా విభజించి ఆయా భాషా ప్రాంతాలతో వాటిని కలుపాలని సూచించినందుకాయన ముఖ్యమంత్రిని అభినందించారు.

(యు-పి-ఐ)

రాయలసీమనుండి విశాలాంధ్ర వ్యతిరేకత

విశాలాంధ్ర తీవ్రవాదుల ప్రవర్తనలను, ప్రకటనలను ఖండిస్తూ ఉద్యమం

హైద్రాబాద్, నవం 21

విశాలాంధ్రవాదులు ఇంతవరకూ వలె తెలంగాణప్రజల విశ్వాసాన్నే కాక, ఇప్పుడు రాయలసీమ ప్రజల విశ్వాసాన్నికూడాకోల్పోయారన్న నంగతి క్రమంగా బట్టబయలవుతున్నది.

ప్రస్తుతం కర్నూలునుండి కూడా విశాలాంధ్ర వ్యతిరేకోద్యమం ముమ్మరిస్తున్నట్లు తెలుస్తున్నది.

విశాలాంధ్రాభిమానులు కొందరు కర్నూలునుండి విశాలాంధ్ర తీవ్రవాదులకొక విజ్ఞప్తి కావిస్తూ ఇది వరలో కావించిన ప్రకటనగోలకొండ పత్రికా పాఠకులకు విదితమే. ఇప్పుడు విశాలాంధ్రవాదులు తెలంగాణ ప్రజలకిస్తున్న లేదా ఇవ్వదలిచిన హామీలను గురించి రాయలసీమ ప్రజల్లో ఎటువంటి అభిప్రాయాలు కలవో తెలంగాణ ప్రజలు గమనించుట అవసరమను తలంపుతో కర్నూలు నుండి విశాలాంధ్ర తీవ్రవాదులను ప్రశ్నిస్తూ విశాలాంధ్రాభిమానులు ప్రకటించిన ఒక కరపత్రాన్ని ఇక్కడ పొందుపరుస్తున్నాం:-

"విశాలాంధ్రకొరకు తెలంగాణా ప్రతినిధులకు ఏవో హామీలంటూ, ఒడంబడికలంటూ, విర్రాటు చేసుకొనుటకుగాను సమావేశములు జరుపుట, ప్రకటనలు చేయుట, రాయభారములు నడపుట జరుగుచున్నవి కాని ఇవన్ని జరుపుచుండిన ప్రజా ప్రతినిధుల మనుకొనే పెద్దలుప్రజాభిమతాల నేమయినా ఆలోచించినారా యని సందేహము.

(4వ పేజీ చూడుడు)

తెలంగాణా కన్వెన్షన్

శ్రీ హరిశ్చంద్ర హెడా ఎం. పి.

అధ్యక్షతలో

1955 నవంబర్ 23 వ తేదీ ఉదయం 10 నుండి 1 గం॥ వరకు మరియు సా॥ 5 నుండి 8-30 వరకు ప్రతాపగిర్జీ కోఠీలో జరుగును. ఇందులో తెలంగాణా వివిధ ప్రాంతాల నుండి అన్ని సంస్థల ప్రతినిధులు పాల్గొందురు.

తెలంగాణా లేక విశాలాంధ్ర

తెలంగాణా లేక విశాలాంధ్ర సమస్యపై ప్రస్తుత రాష్ట్ర శాసనసభ అభిప్రాయం స్వీకరించుట తగదని ఎందుకనగా ప్రస్తుత శాసనసభలో మూడు ప్రాంతాల వారున్నారని అదికాక అప్పుడాప్రజల దృష్టిలో ఈ సమస్య లేకుండెనని ఒకప్రశ్నకు డాక్టర్ రెడ్డిగారు సమాధానమిచ్చారు. (యు.పి.ఐ)

వచ్చే ఎన్నికలలోగా కొత్త రాష్ట్రాల నిర్మాణం

కేంద్రం తలంపునుగూర్చి రాజ్యసభలో హెూంమంత్రి పంత్ వ్యక్తీకరణ

న్యూఢిల్లీ, నవం 21

రాష్ట్రాల పునర్నిర్మాణాన్ని 1951 అక్టోబరు 1 లోగా జరుపాలని యిప్పటికి కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నదని యీ వేళ రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ హెూంమంత్రి పండితపంత్ తెలిపారు. ఇందుకు అవసరమైన శాసన వ్యవహారమంతా మే 1956కు పూర్తి కావాలనీ పార్లమెంటు ఆమోదించాలనీకూడా ఆయన అన్నారు. మరో ప్రశ్నకాయన వచ్చే జనరల్ ఎన్నికలలోగానే రాష్ట్రాల పునర్నిర్మాణం జరిపించాలని కేంద్రం కోరుతున్నదన్నారు.

హెచ్. సి. మాథూర్ ప్రశ్నకు జవాబిస్తూ పండితపంత్ అక్టోబరులో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో ముఖ్యమంత్రులు ఫజలీసంఘ నివేదికపై తమ అభిప్రాయాలిచ్చారనీ యీ నెలాఖరుకు రాష్ట్ర ప్రభుత్వాలు తమ అభిప్రాయాలు పంపగలవనీ రాజ్యాంగంలోని 3వ నిబంధన ప్రకారం తర్వాత రాష్ట్రశాసన సభకు అభిప్రాయాలు సేకరించబడుతాయనీ అన్నారు. అధ్యక్షుడు కేటాయించిన దినాల్లో యీ సెషన్‌లోనే రాజ్యాంగపు ఎస్. ఆర్. సి. నివేదికపై చర్చ జరుగుతుందనీ పండిత పంత్ తెలిపారు.

శ్రీ వి. రామారావు (హైదరాబాద్) వేసిన అనుబంధ ప్రశ్నకాయన జవాబిస్తూ రాష్ట్రాల పునర్నిర్మాణ నివేదికపై చర్చలో స్వేచ్ఛగా అభిప్రాయాలు వ్యక్తపరుప నివ్వరాదని శాసనసభలకు ఎట్టి ఆదేశాలూ ఇవ్వబడలేదన్నారు. మరిబొంబాయి ముఖ్యమంత్రి స్వేచ్ఛగా చర్చలు జరుగరాదన్నారు కదా అనగా పంత్ కాస్త స్టేట్‌మెంట్ విషయం ఎరుగనన్నారు. అయితే యీ విషయంలో విచారించి ఏదో ఒకటి నిర్ధారించి చెబుతారా అన్న ప్రశ్నకు పంత్ రాష్ట్రములు స్వతంత్రమైనవనీ ఎలాచర్చలు సాగాలో అవే చూసుకుంటాయనీఇది నాబాధ్యత కాదనీ తెలిపారు. ప్రజల సహకారంతో కేంద్రం అనుకుంటున్నట్లు 1951 అక్టోబరు 1 నాటికి క్రొత్త రాష్ట్రాలేర్పడగలవన్న విశ్వాసాన్ని కేంద్ర హెూంమంత్రి నేడు వ్యక్తపరిచారు.

బి.సి.ఘోష్: ఏకారణంచేతనైనా కొత్తరాష్ట్రాలు ఆనమయానికి ఏర్పడకపోతే ఎన్నికలునాయిదావేస్తారా?

పంత్: ఎన్నికలు జరుగరాదనే మీరుకోరుతున్నట్లయితే ఆనమయానికి మీకోర్కెను ఆలోచిస్తాను (నవ్వులు)

ఘోష్: అయితే 1957 ఫిబ్రవరి మార్చిలోనే ఎన్నికలు జరుపుతారన్నమాట.

పంత్: అన్నివిషయాలూ పార్లమెంటులో ప్రవేశపెట్టబడుతాయి.

(నాలుగవ పేజీ చూడుడు)

పాన్‌బజారు గ్రంథాలయ సభ్యుల తీర్మానం

సికింద్రాబాద్, నవం 21

సికింద్రాబాదు పాన్‌బజారు యువజనగ్రంథాలయ కార్యవర్గ సభ్యులు నవంబరు 15 వ తేదీన శ్రీ సత్యపాల్‌గారి అధ్యక్షతన సమావేశమై విశాలాంధ్ర మరియు తెలంగాణమునుకోరు యిరుపక్షముల వాదనలు పరిశీలించి తెలంగాణ రాష్ట్రి ప్రజల అభివృద్ధికైప్రత్యేకరాష్ట్రిను అవసరమని తీర్మానించిరి.



29వ తేదిన ఘనవైద్యునిరాక

కవిరాజ్ పండిత్ నుగ్గదత్త శర్మ వైద్య నాచస్పతులు ప్రపంచప్రఖ్యాత "నవరత్న కల్ప" కనిపెట్టిన వారు హైద్రాబాద్ వచ్చుచున్నారు.

విశాఖపట్నం, రాజమండ్రి విజయవాడ, గుంటూరు, మద్రాస్, బెంగుళూరు, మైసూరు, కోయంబుత్తూరు. నుగుర, తిరుచునాపల్లి, కంజాపూరు, సేలం, కాలికట్, ఎర్నాకులం, త్రివేంద్రం, నాగర్‌కోయిల్, తిరునల్వేలి, కొట్టాయమ్‌ల నుండి వచ్చుచున్నారు.

హైద్రాబాదులో
ప్రతినెల 29 వతేదీన
తాజ్‌మహల్ హోటల్,
కింగ్ కోఠీరోడ్, ఫోన్: 6591.
ఉ॥ 9-30 నుండి 12-30 వరకు
సా॥4-0 నుండి 7-30వరకు వారిని కలుసుకొన్నవలసిపోందుడు. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

"నవరత్నకల్ప"వాడండి.

రవలు, రత్నములు. ముత్యము పగడము పచ్చ, గోమేధికము, నీలము నీలమణి, వజ్రాలు మొదలగు విలువ గలరాళ్లు కలిసినవి.

దీర్ఘవ్యాధులు నిర్మూలనమునకు:- నుండెజబ్బు, హిస్టీరియా. [illegible] మూలలు [illegible] నిమ్నోన్నతి. [illegible] నత్తుగ [illegible] పోవుట. అజీర్ణవ్యాధి.

ఈమందు ఉపయోగించండి.

సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒకటే మందు.

అన్ని క్యాంపుల అడ్రసులకు, మరియు ఉచిత లెటరేచరు కవ్రాయండి.

Navaratna Kalpa-Pharmacy
Jullundhur City (India)
గ్రామ్స్-నవరత్న.

12 వ వారము

వి. శాంతారామ్ వారి

ఝనక్-ఝనక్-పాయల్ బాజె.

టెక్నికలర్ చిత్రము.

ప్రభాత్
హైద్రాబాదు.

ప్యాలెస్
సికింద్రాబాదు.
అలంకార్ చిత్రాలీజ్.
Cima.

మున్నధ సం॥ కార్తిక శు॥ అష్టమి
తె. 5-59 ని. రా. 7-9
రా.వ. 2-41 మొ; 4-21 వరకు.

కష్టే ఫలే

గీతావాక్యం వింటిరా?
'నిన్ను నీవే ఉద్ధరించుకొనవలెను' మునించిన వెంటనే స్వర్గమును పొందగలవు. కాన స్వర్గమును చేరదలచినవాడు మరణమునకు సిద్ధము కావలెను.

అట్లే గ్రామము సుఖపడవలెననీ, స్వతంత్రత కావలెననీ మన కోర్కె అయితే, మన శక్తి సంచనలేక అందుకై పాటుబడవలెను.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1955 నవంబర్
22 మంగళవారము

విశాలాంధ్ర వ్యతిరేకత

దినదినం తెలంగాణములో విశాలాంధ్ర వ్యతిరేకాభిప్రాయాలు ప్రబలిపోవుచున్నట్లు యీ మధ్య జరుగుచున్న బహిరంగ సమావేశాలు, బయల్దేరుచున్న ఊరేగింపులు, వెలువడుచున్న పత్రికా ప్రకటనలు స్పష్టపరుస్తున్నవి. ప్రజలలో లేని అభిప్రాయాలను కృత్రిమంగా వారి నెత్తిపై రుద్దే ప్రయత్నాలను ప్రజలుగాని, విద్యార్థులుగాని సహించబోరని యీ మధ్య జరిగిన కొన్ని సంఘటనలవల్ల తెలియవస్తున్నది. తెలంగాణావాదులు తమ ప్రయోజనాన్ని నెగ్గించుకొనుటకై విద్యార్థులను ఉపయోగించుకొంటున్నారని విశాలాంధ్రవాదులు గావించే ప్రకటన మొగ్గణ్ణి కొట్టి మొరోయన్నట్లుంది. విద్యార్థుల పేరుతో ప్రతాపగిర్జీ కోఠీలో సమావేశాన్ని జరుపప్రయత్నించిన నాయకాగ్రేసరులను విద్యార్థులు తగు విధముగా సత్కరించినారని చెప్పవలసి వస్తుంది. జాతీయవిద్యార్థి సంఘాధ్యక్షుడు అదేరోజు వెలువరించిన ప్రకటన, వరంగల్ విద్యార్థి ఫ్రంట్ కన్వీనర్ యీ రోజు వెలువరించిన ప్రకటన విశాలాంధ్ర వాదులు గావించే ప్రచార నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయునవిగా నున్నవి.

మొన్న సాయంకాలం సికింద్రాబాద్‌లోజరిగిన సమావేశంలో పాల్గొన్న ప్రజల ఉత్సాహాన్ని గమనిస్తే జిల్లాలలో యీ ఉద్యమం ఏ స్థాయిలోనున్నదో సుస్పష్టం కాగలదు. సికింద్రాబాద్ నియోజక వర్గాలనుండి శాసనసభకు యెన్నుకోబడిన ప్రతినిధులు రాజీనామా ఇవ్వాలంటూ తీర్మానాలు ప్రారంభమైనవి. ప్రజాభిప్రాయాన్ని గైకొనుటకు శాసనసభ పరిధైన మార్గంకాదని యీ విషయాలు రుజువుపరుస్తున్నవి. శాసనసభ యెన్నికలు జరిగినపుడీసమస్య వారిముందు రానేలేదు.

కర్నూలు పౌరులున్ను విశాలాంధ్రకు ప్రతికూలంగానే వున్నట్లు కొన్ని విషయాలవల్ల తెలియవస్తున్నది. విశాలాంధ్ర యేర్పడి హైద్రాబాద్ రాజధాని అయితే శ్రీ బాగ్ ఒడంబడిక ననుసరించి తమకు మిగిలేదేమియు పుండబోదని వారు సరిగానే ఆలోచిస్తున్నారు. శ్రీ బాగ్ ఒడంబడిక గతి యిట్లుండ ఆంధ్ర నాయకులు తెలంగాణా నాయకులతో జేసుకొనే ఒడంబడికల గతి వేరుగానుండునని యెట్లు భావించవలెను?

తెలంగాణా నాయకులు ప్రజాభిప్రాయాన్ని మన్నించి తమ కర్నూలు ప్రయాణాన్ని మానుకొనుట యీ సందర్భములో అందరిచే మెచ్చుకోదగ్గ చర్య. విశాలాంధ్ర తమకు నచ్చదని చెప్పుటకు కర్నూలు వెళ్ళవలసిన పనిలేదు. ప్రజాభిప్రాయాన్ని త్రోసివేసి వీరు జేరాలకై వెళ్ళుచున్నారనే ప్రచారానికిప్పుడుతావుండదు.

వేరే ఒడంబడిక కుదిరితే తప్ప తాము రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ సిఫారసులనే అమలు పరచెదమని హైకమాండువారు స్పష్టపరచినట్లు శ్రీ జె. వి. నర్సింగరావుగారు మరొకసారి తెలియజేసి అనుమానాల నన్నింటిని తొలగించిరి. ఈ సమయంలో బాధ్యతగల కొందరు వ్యక్తులు గావించే ప్రచారం అర్థరహితంగా కానవస్తున్నది. తెలంగాణా వ్యతిరేకతను గమనించి విశాలాంధ్ర యేర్పాటు కాబోదని గట్టిగా చెప్పవలెను.

బలవంతాన సంతకాల సేకరణ

విశాలాంధ్రవాదుల చర్యలను గూర్చి నగర వెనుకబడిన తరగతుల కార్యకర్తల ప్రకటన

హైద్రాబాద్, నవం 21

విశాలాంధ్రవాదులు వెనుకబడిన తరగతులవారినుండి ఇతరులనుండి బలవంతాన విశాలాంధ్ర కనుకూలంగా సంతకాలు సేకరిస్తున్నట్లు తమకు తెలియవచ్చిందని హైద్రాబాద్ నగర వెనుకబడిన తరగతుల కమిటీ అధ్యక్షుడు శ్రీ బి. రఘువీరయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్.ఎన్. గౌడ్‌లు ఒక ప్రకటనలో వెల్లడించారు.

హైద్రాబాద్ ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంస్థవారు ఏకగ్రీవంగా ప్రత్యేక తెలంగాణాను కోరుతూ ఇదివరకు తీర్మానించిన అంశాన్ని వీరు మళ్లీ వెనుకబడిన తరగతులకు ప్రజానీకానికి గుర్తుకు తెస్తున్నారు.

మహారాష్ట్ర ఎం. ఎల్. ఏ లకు హైకమాండు సూచన

తీర్మానాన్ని వ్యతిరేకించేవారు ఓటింగ్‌లో తటస్థంగా ఉండాలని

బొంబాయి, నవం 21

బొంబాయి శాసన సభలోని మహారాష్ట్ర సభ్యులు యీ ఉదయం రిసెన్యూమంత్రి శ్రీ బి. ఎస్. హిరే అధ్యక్షతన సమావేశమై అసెంబ్లీలో ఎస్.ఆర్.సి. నివేదికపై చర్చ సందర్భంలో వ్యక్తిగతాభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచాలనే నిశ్చయించారు.

కాంగ్రెస్ హైకమాండు స్వేచ్ఛగా అభిప్రాయాలను వెల్లడించడానికి అనుమతి నిచ్చినట్లు తాను నెహ్రూతో టెలిఫోన్‌లో మాట్లాడి తెలుసుకున్నానని ఎం. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీటి-ఆర్. దియోగికర్ యీసమావేశంలో వెల్లడించినట్లు తెలుస్తున్నది. కాని తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేయవద్దనే అభిప్రాయ భేదముంటే తటస్థంగా ఉండుమని మాత్రం హైకమాండు సూచించిందట. (యు.పి.ఐ.)

ఉభయప్రజల మైత్రి శాశ్వతమైనది

ప్రపంచం యీవిషయాన్ని గుర్తెరగాలని నికితా కృశ్చేవ్ అభిభాషణ

ఆగ్రా, నవంబర్ 20

"వాతావరణం బాగున్నదికదా అని భారతదేశంతో సోవియట్ ప్రజలు స్నేహితానికి పూనుకోడం లేదు. వాతావరణం విషమించినా, తుఫానుగాలి వీస్తున్నా ఎల్లప్పుడు భారతీయులకు సోవియట్ ప్రజలు మిత్రులే. కష్టాలలోను, కల్లోలాల్లో నూకూడా ఉభయప్రజల సౌహార్దత్వం అభివృద్ధి కాంచుతూనేఉంటుందని ప్రపంచం గుర్తెరుగాలి." అని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి నికితా కృశ్చేవ్ ఆగ్రా సర్క్యూట్‌హౌస్‌లో ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. ఎం. మున్షీ విర్పాటుచేసిన విందు సందర్భములో ప్రసంగిస్తూ అన్నాడు.

ఇదే అభిప్రాయాన్ని వెల్లడిస్తూ సోవియట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ "ఢిల్లీలోను ఆగ్రాలోను భారతీయులు మాకుఇచ్చిన ఘనస్వాగతమే ఉభయదేశాలప్రజల పరస్పరమైత్రికి తార్కాణం. భారతదేశం రష్యాదేశం ప్రపంచశాంతికినిర్విరామంగా చేస్తున్న కృషికి యీ స్వాగతాలు ప్రజాభినందనలు" అన్నాడు.

ఈ విందుసందర్భంలో యు. పి. గవర్నర్ శ్రీ మున్షీ బుల్గానిన్, కృశ్చేవ్‌లకు తాజ్‌మహల్ చలువరాతి నమూనాలను మురాదాబాద్, బెనారస్ సిల్కులను బహూకరించారు. సోవియట్ ప్రభుత్వంతరఫున బుల్గానిన్ మున్షీ దంపతులకు ఒక గ్రామఫోను, రష్యన్ జానపదగీతాల రికార్డులను తిరిగి బహూకరించారు.

ఈబహుమతి నిస్తూ మార్షల్ బుల్గానిన్ ఇలా అన్నాడు:

"మీరిచ్చిన బహుమతివల్ల భారతీయుడు రు-శిల్పి- ఏమి నిర్మించగలడో వ్యక్తమౌతున్నది- మీదేశము, మీప్రజల వైభవానికిది తార్కాణం. ఇకమేమిచ్చిన బహుమతి యంత్రాల వల్ల జరిగే ఉత్పత్తికి ప్రాతినిధ్యం వహిస్తుంది: కాగా రెండూ కలిస్తే ఉభయదేశాల ప్రజల ఆదర గౌరవాలకు సరైన చిహ్నంగా నిలుస్తాయి"

శ్రీ మున్షీ సోవియట్ నాయకుల నాహ్వానిస్తూ పంచశీల ప్రాముఖ్యాన్ని వివరించారు. ప్రపంచ శాంతికై ఇండియా రష్యాలు పని చేయగలవని ఆయన ఆశించారు. ప్రపంచ చరిత్రపథంలో సోవియట్ నాయకుల డిఇయా పర్యటన ఒకక్రొత్త మైలురాయి కాగలదని మున్షీ అన్నారు.

కృశ్చేవ్ అభిభాషణ

ఆగ్రా కోటలోని 'దివానీఆం'లో రష్యన్ నాయకుల గౌరవార్థం ఒక స్వాగత సభ జరిగింది. ఇందులో మాట్లాడుతూ నికితాకృశ్చేవ్ భారతదేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందినప్పుడే భారత స్వాతంత్ర్యం నిజంకాగలదన్నాడు. సోవియట్ ప్రజలు ఎల్లకాలాలా భారతదేశ వైభవాన్ని కోరుతున్నారని ఆయన పేర్కొన్నాడు. నిజమైన స్వాతంత్ర్యమంటే పారిశ్రామిక రంగంలో స్వయం సమృద్ధస్థితి అన్నమాట. ఆ స్వయం సమృద్ధతనుమీరు సాధించగలరనిమాఆశఅనికృశ్చేవ్ అన్నాడు. ఇంతలో కాస్సేపు ఆగి కృశ్చేవ్ "నేను మీకేమీ సలహా ఇవ్వదలుచుకోలేదు. మీకేమీభవిష్యత్తును మీగమనపథాన్ని నిర్ణయించుకోవాలి" అని అన్నాడు.

తాజ్ మహల్ సందర్శన

విశ్వ విఖ్యాతమైన తాజ్‌మహల్ సౌందర్యాన్ని శిల్పినైపుణ్యాన్ని చూసిబుల్గానిన్, కృశ్చేవ్ ప్రభృతులు ఆశ్చర్యచకితులయ్యారు. ప్రపంచములో అత్యద్భుతమైన చరిత్రక సంపత్తిలో ఘనమైన తాజ్‌మహల్‌ను చూడగలిగినందుకు ఇతర చారిత్రక విశేషాలను తెలియజెప్పడంలో శ్రీ మున్షీ సాయపడినందుకు బుల్గానిన్ అభినందనలు తెలిపారు. (యు.పి.ఐ.)

వీధిదీపాలకై సికింద్రాబాద్ కార్పొరేషన్ కేటాయింపు

సికింద్రాబాద్, నవం 21

బాలారాంనగర్ (రాణీగంజ్) నుండి బేగంపేట రోడ్ పైగల పోలీస్

కాశ్మీర్ ప్లెబిసైట్ ఫ్రంట్ అధ్యక్షుడు

మళ్ళీ అరెస్టు, డిటెన్షన్

శ్రీనగర్, నవం 21

కాశ్మీర్ ప్లెబిసైట్ ఫ్రంట్ అధ్యక్షుడు మీర్జా అఫజుల్ బేగ్ శనివారంనాటి రాత్రి ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం ప్రకారం అరెస్టు చేయబడి డిటైన్ చేయబడ్డాడు.

షేకబ్దుల్లాకు యీ అఫజుల్ బేగ్ కుడిభుజం అందువల్ల షేకబ్దుల్లా అరెస్టుసమయంలోనేయీతనినికూడా 1953 ఆగస్టులో అరెస్టుచేసి 1954 నవంబరులో విడుదల చేశారు. అప్పట్లో షేకబ్దుల్లా అల్లునితో పాటు మరో ఆర్గురు డిటేన్యూలు కూడా విడుదలయ్యారు.

24 వ తేదీన తెలంగాణ దినోత్సవం

తెలంగాణ విద్యార్థి ఫ్రంట్ చర్యా సంఘం పిలుపు

హైద్రాబాద్, నవం 21

తెలంగాణ విద్యార్థి ఫ్రంట్ కేంద్రచర్యాసమితిసమావేశం నిన్న లింగంపల్లిలో జరిగి హైద్రాబాద్ శాసనసభలో ఎస్.ఆర్.సి. నివేదిక చర్చ ప్రారంభం కానున్న సందర్భంలో నవంబరు 24 న తెలంగాణ దినోత్సవం జరుపవలసిందిగా విద్యార్థులకు విజ్ఞప్తి చేయబడింది.

నగరంలోను, జిల్లాలోను కూడా 24వ తేదీన తెలంగాణదినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించవలసిందిగా విద్యార్థులచర్యాసంఘం అన్ని విద్యాసంస్థలనూ నేడు కోరింది.

నెహ్రూ మామయ్యను ఎరుగని పిల్లలులేరు

హైద్రాబాద్, నవం 21

"నెహ్రూ మామయ్యను ఎరిగి ఉన్న వారంతా చేతులెత్తండి" అని గత సాయంత్రం రాష్ట్రి విద్యామంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే అఖిలభారత శిశువారోత్సవం ఆఖరు సమావేశం సందర్భంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోచేరిన పిల్లలను కోరగా విమాత్రం ఆలోచించకుండా మూడు వేలమంది పిల్లలు చేతులెత్తి నెహ్రూ మామయ్యకు జేజేలు చెప్పారు.

ఉభయ నగరాల్లోని 10 విద్యాసంస్థలనుండి తీసుకొబడిన యీ పిల్లలు తర్వాత ఒక వినోద కార్యక్రమాన్ని తిలకించారు.

పిల్లలంతా నెహ్రూ మామయ్యలాగా ఉన్నత భావాలతో ఔదార్యంతోప్రవర్తించాలని శ్రీయుతులు ఎక్బోటే, డా॥ కె. ఎన్. వాఘ్రే శ్రీమతి సుశీలా దేవీ, ఎం. ఎస్. కోటీశ్వరన్‌లు తమ ప్రసంగాల్లో తెలిపారు. నెహ్రూ జన్మదినోత్సవం నాడే యీ శిశువారోత్సవం ప్రారంభమై నిన్నటితో ముగిసింది.

పిల్లలు బాలలరైలుబండిలో కూర్చుని ఎగ్జిబిషన్ మైదానమంతా పర్యటించారు.

వరదబాధితులకు విదేశాల సహాయం

ఇప్పటికి 16 న్నర లక్షలని లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, నవం 21

భారతదేశంలో వరదబాధితుల సహాయానికై 1955 జులై 1 నుండి ఇంతవరకూ విదేశాలనుండి లభించిన విరాళాల మొత్తం రు. 165 394 లు అని యీవేళ లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ అనిల్. కె. చందా తెలిపారు.

మరోప్రశ్నకు కామర్స్ శాఖా మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ సమాధానమిస్తూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 20 వేలనుండి 25 వేల ఎకరాలవరకు తేయాకు సాగుబడి జరుగగలదని పేర్కొన్నారు.

భౌతికవాదానికి మన దేశం లొంగరాదు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్బోధ

గోరఖ్‌పూర్, నవం 21

"అగ్రరాజ్యాలు అణ్వస్త్రాలను సేకరించుకొని దాచుతున్నారు. వాటివల్ల ప్రపంచం నాశనమౌతుందేగాని ఆకలిగొన్న వారి సమస్యలు, కష్టపడే వానిగోడు, మానవత్వాన్ని ఎదుర్కొనే ప్రమాదాలు మాత్రం పరిష్కారంకావు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కార మార్గం ఒక్క సర్వోదయ విధానంలోనే ఉంది. నవీన జీవన విధానాన్ని, ఆలోచనను మార్చడానికి ఈ నవీనత్వంలో గల స్వార్థపరత్వాన్ని త్రోసిపుచ్చేందుకు సర్వోదయ విధానమే సమర్థమైనది" అని సోషలిస్టునాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ యిక్కడికి 50 మైళ్ల దూరమునగల ఒకచోట మాట్లాడుతూ అన్నారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ తన ప్రసంగంలో ఇంకా ఇలాతెలిపారు:

"ప్రస్తుత యుగంలో మానవుడు తన ధర్మాలను బాధ్యతలను గుర్తించడంమాని చిన్న చిన్న స్వార్థ ప్రయోజనాలకోసం పాటుపడుతున్నాడు. ఈ మానవుడు నానాటికి కుంగిపోకుండా రక్షింపబడుతున్నట్లయితే ఇప్పటికల్లోలాలు, భయాలు, తీవ్రతలు మాత్రం తొలగవు.

స్వార్థ ప్రయోజనాలను ఒక వంక కునెట్టి ఇతరుల అవసరాలకై కృషి చేయడమే యీనాటి మానవునికి గమ్య స్థానంకావాలి. ఈ జీవన వేదాంతాన్ని యీనాటి సమాజం అలవర్చుకున్నట్లయితే ప్రపంచం అనుభవ భోగ్యమైన స్థానంగా విలసిల్లుతుంది.

పాశ్చాత్య రాజ్యాలు భౌతికవాదంలో 'అతి'స్థాయికి చేరుతున్నాయి. శాస్త్రాన్ని మానవక్షేమానికి వినియోగించడం మేలుగాని వినాశానికి వినియోగించడం విజ్ఞానప్రదంకాదు.

ఇండియాకూడా తన పురాతన వైభవోపేత సంప్రదాయాలను మరిచి పాశ్చాత్యుల భౌతికవాదానికి లొంగుతున్నది. ఇది ప్రమాదం" (యు.పి.ఐ)

విశాలాంధ్రవాదన నచ్చజెప్పలేని సి.బాడ్ మేయర్

ప్రత్యేక తెలంగాణాన్ని కోరుతూ ఎ, బి బస్తీకమిటీల తీర్మానం

సికింద్రాబాద్, నవం 21

సికింద్రాబాద్‌లోని ఇ, ఎఫ్ వార్డు కాంగ్రెస్ కమిటీలకు చెందిన ఎ,బి బస్తీ కమిటీలు ఆదివారం నాడు బాలారాంనగర్‌లో శ్రీ ఎ. నారాయణస్వామి బి.ఏ. ఎల్ఎల్‌బి అధ్యక్షతన సమావేశమై ఫజలలీ సంఘ నివేదికను కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానంద్వష్ట్యా చర్చించి తెలంగాణ నాయకులందు సంపూర్ణ విశ్వాసమును ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర నిర్మాణంలోని సామంజస్యాన్ని ఉద్ఘాటిస్తూ తీర్మానించాయి. ప్రజా వాంఛితమైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రనిర్మాణం సత్వరమే జరుగాలని ప్రజలకు ప్రియతమ నాయకుడైన ప్రధాని నెహ్రూను కూడా వీరు యీ తీర్మానంద్వారా అభ్యర్థించారు.

సికింద్రాబాద్ మేయర్ శ్రీ రంగపాండు, ఇ,ఎఫ్,డి వార్డుల అధ్యక్షుడు శ్రీ నేతి బ్రహ్మయ్య గార్లుకూడా హాజరయ్యారు. శ్రీ రంగపాండు కొంతసేపు విశాలాంధ్రనుగూర్చి మాట్లాడారు గాని సభ్యులు వారివాదనను ప్రతిఘటిస్తూ ప్రశ్నలు వేయడంతో ఆయన సభ్యులకు సరిగా సమాధానాలివ్వజాలక పోయారు. (పి. వి.)

'ఉస్మానియా' తెలుగు వారికే దక్కాలంటే-

ప్రత్యేక తెలంగాణ నిర్మాణమే గత్యంతరం

(ప్రత్యేక విలేఖరి)

హైద్రాబాద్, నవం 21

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని తెలుగు ప్రజల అభివృద్ధి కొరకు సర్వతోముఖంగా వినియోగించుకోగల హక్కును కోల్పోకుండాఉండాలంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రి నిర్మాణమే గత్యంతరమని అభిజ్ఞులు భావిస్తున్నారు.

'ఉస్మానియాను' కేంద్రం హిందీ విశ్వవిద్యాలయంగా మార్చిహైద్రాబాద్‌ను ఒక హిందీ కేంద్రంగా మార్చడానికి తలంపుకలిగిఉన్న విషయం పాఠకులెరిగినదే. విశాలాంధ్ర మే ఏర్పడినట్లయితే ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని హిందీ విశ్వవిద్యాలయంగా మార్చడము, మొత్తం విశాలమైన రాష్ట్రంలోని తెలుగు ప్రజలందరకూ ఒక్కఆంధ్ర విశ్వవిద్యాలయమే ఆధారం కావడమూ, తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సంస్కృతానికి ఇతర పరిశోధనలకూ ప్రధానమైన ఆటపట్టుగా అభివృద్ధి చెందడమూ ఖాయమనీ ఆ విధంగా ముక్కోటిఆంధ్రులభాషావసరాలను ఒక్క ఆంధ్ర విశ్వవిద్యాలయం తీర్చజాలక తెనుగుభాష అభివృద్ధి కుంటుపడే అవకాశాలున్నాయనీ అనుమానించబడుతున్నది.

ఇటీవల తిరుపతిలోని సంస్కృత విశ్వవిపరిషత్సభలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ తెలుగు వారికిగల మూడు విశ్వవిద్యాలయాలూ మూడు రంగాల్లో పనిచేయవలెనని కావించిన సూచన యీ అనుమానాన్ని మరింత బలపరుస్తున్నది.

ఉస్మానియాపై కేంద్రం కన్నువేసి ఉంచినందున విశాలాంధ్రలో తెలుగు వారికి మూడు విశ్వవిద్యాలయాలున్నాయని మురిపించి క్రమంగా కేంద్రం దాన్ని హస్తగతం కావించుకోడం ద్వారా విద్యా వైజ్ఞానిక రంగాల్లో వెనుకబడిఉన్న తెలంగాణ ప్రజలకు తగిన విద్యాభివృద్ధి సౌకర్యాలు సమగ్రం కాగలవనికూడా విద్యార్థివర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

ప్రత్యేక తెలంగాణమే ఏర్పడినప్పుడు తెలుగువారి సొత్తుతో నిర్మింపబడిన ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని తెలుగు వారికే నిలుపుకొనే హక్కు తెలంగాణ ప్రజలకు లభించగలదనీ అంతగా హైద్రాబాద్‌లో హిందీవిశ్వవిద్యాలయమే ఏర్పరచదలిచినట్లయితే కేంద్రానికి విశాలమైన హైద్రాబాద్ నగరంలో అనువైన స్థలాన్ని మరొకటి చూపించి తెలుగు ప్రజలకు గర్వదాయకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని తెలుగు వారి అధీనంలోనే ఉంచుకోడానికి పూర్తి ఆస్కారం ఉందనికూడాఅభిజ్ఞవర్గాల వారంటున్నారు.

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం నివేదికలో అభ్యర్థించబడినట్లు ఉభయ నగరాల్లోఉండే ముస్లింలకు ఏ విధమైన విద్యాఉద్యోగక్షీణత కల్పించకుండా ఆదరించడానికి ప్రత్యేక తెలంగాణవాదులు సంసిద్ధమే ననికూడా తెలుస్తున్నది.

కాగా మూడు విశ్వవిద్యాలయాలని మురిపించి కేంద్రం ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అధీనం చేసుకుంటుంటేచూస్తూ దొరకోవలసివచ్చే పరిస్థితి కల్పించ కూడదని ప్రత్యేక తెలంగాణ నిర్మాణంద్వారా ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని తెనుగు విశ్వవిద్యాలయంగాఅభివృద్ధికితెచ్చి తద్వారా సంస్కృతిని, భాషను విజ్ఞానాన్ని పెంపొందించుకోడమే తెలుగువారి కర్తవ్యమనీ కూడా తెలంగాణ విద్యార్థికుల్లో అభిప్రాయం ఏర్పడినట్లు తెలుస్తున్నది.

మైసూరులో ప్రదర్శనలు

ఐక్య కర్నాటకానికీవ్యతిరేకత

మైసూరు, నవం 21

ఐక్యకర్నాటకాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించినందుకు నిరసనగా గత సాయంత్రం మైసూరు నగరంలో 200 మంది విద్యార్థులు సల్లజండాలతో ఊరేగింపు జరిపారు.

ఐక్య కర్నాటకాన్ని బలపరిచే పత్రికలను వీరు తగులపెట్టారుకూడా.

మహదేవసింగ్ ఆరోపణలు

ఐ. ఎన్. టి యు. సి. అధ్యక్షుని ఖండన

హైద్రాబాద్, నవం 21

మజ్దూర్ సంఘం అదీనంలోగల కార్మికులను విచ్ఛిన్న పరచడానికి ప్రభుత్వం ఐ. ఎన్. టి.. యు. సి. ని ఉపయోగించుకుంటున్నదని శ్రీ బి. ఎస్. మహాదేవసింగ్ కావించిన ఆరోపణను రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ టి. అంజయ్య నేడొక ప్రకటనలో ఖండించారు.

అసలునకు మజ్దూరు సంఘం మేనేజిమెంటుతో చేతులుకలుపుతూ కార్మికుల్లో కులపత వర్గ విభేదాలను రేపుతూన్నట్లు శ్రీ అంజయ్య ప్రకటించారు.

శ్రీ అంజయ్య ఇంకా ఇలా అన్నారు:

"మజ్దూర్ సంఘం కార్మికులకు (షక్కర్‌నగర్) సరైన నాయకత్వం ఇవ్వజాలకపోయింది. పైగా స్వేచ్ఛాయుతమైన ఎన్నికల అవకాశంకూడా ఇవ్వబడలేదు. ట్రేడ్ యూనియన్ సిద్ధాంతాలను అనుసరించే కొందరు వర్కర్లను బహిష్కరించడంవల్ల ప్రగతి శక్తులుకూడి వేరేయూనియన్‌ను ఏర్పాటుచేసి ఐ. ఎన్. టి. యు. సి. కి దాన్ని అనుబంధించాయి. అజంజాహి మిల్ వర్కర్ల యూనియన్ ఎన్నికల్లో వ్యక్తమైనట్లు మజ్దూర్ సంఘం కార్మికుల బలాన్ని కోల్పాయింది.

హైద్రాబాద్ పరిశ్రమలకూ బొగ్గుకొరత

బెల్లంపల్లి కార్మికుల 39 దినాల సమ్మె ఫలితంగా

హైద్రాబాద్, నవంబర్ 21

39 దినాలనుండి సాగుతున్న బెల్లంపల్లి బొగ్గుగని కార్మికుల సమ్మెమూలకంగా కొన్ని ప్రభుత్వ యాజమాన్యంగల పరిశ్రమలకుతప్ప మిగిలిన స్థానికి పరిశ్రమలకు బొగ్గుసప్లయిఆగిపోయింది. ఈపరిస్థితిని హైద్రాబాద్ కామర్స్ పరిశ్రమల ఛేంబరువారు కలకత్తాలోని డిప్యూటీ కోల్‌కమీషనర్‌కు తెలియబరచగా తక్షణమే కొన్నివాగన్ల బొగ్గును హైద్రాబాద్ పరిశ్రమలకు కేటాయించి పంపవలసిందిగా సింగరేణి బొగ్గుగనులమేనేజిమెంటుకు ఆదేశించారు.

బెల్లంపల్లి కార్మికుల సమ్మెఉపసంహరింపబడిన వెంటనే హయిద్రాబాద్‌లోని పరిశ్రమలకు అధికంగా బొగ్గుసప్లయి కావించబడగలదని కూడా ఛేంబర్ వారికి డిప్యూటీ కోల్‌కమిషనర్ హామీఇచ్చారు.

శ్రీశంకరరావుదేవ్ నిరాహారదీక్ష

చౌపతీసభలో దౌర్జన్యానికి నిరసన

బొంబాయి, నవంబరు 21

నిన్న సాయింత్రం చౌపతీలో జరిగిన బహిరంగసభ సందర్భంగా కొందరు కోడీయిజాన్ని ప్రదర్శించి ప్రజాస్వామ్య విరుద్ధంగా ప్రవర్తించినందున పాపపరిహారంగాసంయుక్త మహారాష్ట్ర పరిషదధ్యక్షుడు శ్రీశంకరరావుదేవు నేటినుండి 5 రోజుల నిరాహార దీక్షను పూనారు.

సంయుక్త మహారాష్ట్రం పేరులో జరిగిన యీ దౌర్జన్యకాండను నిరసిస్తూ శ్రీదేవ్ బహిరంగప్రకటన ద్వారా శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ ఎస్.కె. పాటిల్‌కు క్షమాపణచెప్పుకున్నారు.

రాష్ట్రి అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రతిపాదించినట్లు బొంబాయినగర రాష్ట్రానికిచెందిన తీర్మానమే ఆమోదింపబడినట్లయితే పి.ఎస్.పి. శాసన సభ్యులు రాజీనామా నివ్వాలని బొంబాయి పి.ఎస్.పి. కార్యవర్గం గత రాత్రి సమావేశమై తీర్మానించింది. (యు.పి.ఐ)

మీ బట్టలను తళుచు ఉతికినాకూడ వాటిని

చిరకాలము మన్నేలా

ఉంచే సబ్బునే వాడండి!



గత 25 సంవత్సరములలో నాణ్యమునకు సాటిలేని తాతా 501 బారు సబ్బు నేడు ఉతుకు పనికిపెట్టిన పేరయింది. అది మీ దుస్తులకు రక్షణనిచ్చి అవి చాలకాలము మన్నేలాచేయును. దాని పందినమృద్ధిగావచ్చు నురుగు బావనక్కరలేకుండానే మురికిని వదలగొట్టును మరియు మీ దుస్తులను క్రొత్తవాటివలె కనపడేలా చేయును.



భారతదేశ పునెట్టుబడితో భారత నిర్వహణక్రింద,తయారవుతున్నది.

తాతా 501 బారు

సబ్బునే

ఎల్లప్పుడూ కొనండి.

దానితో డబ్బు పొదుపు అగును.

తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

మెంబర్ ఇండియన్ సోప్ అండ్ టాయిలెట్రీస్ మేకర్స్ అసోసియేషన్.

4 వ మహత్తర వారం

చలన చిత్రములలో కెల్ల అత్యద్భుత చిత్రము.



సాగర్ — హైద్రాబాదు.

రాజేశ్వర్ — సికింద్రాబాదు.

ఆటల సమయములు 6–0, 9-30.

Trupix. రాజశ్రీ రిలీజ్.

రేడియో

హైదరాబాదు

నవంబరు 23 బుధవారం

411.0 మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి) 6-55 కార్యక్రమ వివరణ 7-0 తె.వా, 7-15 ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి: వయోలిన్ 7-45 ఆంగ్లోనీమాత్యూస్: గీత్ 8-00 ఆం.వా, 8-15 హిం.వా, 8-30 డి. భాస్కర్ రావు: ఖయాల్ ఠాన్‌పురి (తీన్ తాళ్) 8-45 ఆంధ్రోనీ మాత్యూస్: గీత్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 గీతావళి (రి), 12-50 మ. వా, 1-00 వేణువు (రి), 1-10 గీతమంజరి (రి), 1-50 తె వా, 2-00 ప్రసారసమాప్తి.

3-45 పాఠశాలలకు (ఆంగ్లం) 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 డి. భాస్కరరావు: ఖయాల్ మార్వ (తీన్ తాళ్) 5-45 కృష్ణరావు భూమ్‌కర్, బృందం: భజన్ 6-00 కన్నడమున కార్యక్రమము 6-30 హైద్రాబాద్‌లో ఆటల క్రీడారంగం గులాంఅహ్మద్ సమీక్ష 6-40 స్థానిక ప్రకటనలు, 6-45 గ్రామసీమ ఛాందోగ్యోపనిషత్ వ్యాఖ్యాసహిత ఉపనిషత్పఠనము శ. వి. సంతాన గోపాలాచార్య 7-00 తె.వా, 7-15 గ్రామసీమ మెట్ట వ్యవసాయము: మెట్ట ప్రాంతాల గోధుమసాగు ప్రసంగము డి. వి. జి. కృష్ణమూర్తి ప్రగతి నివేదిక: కరీంనగర్ జిల్లా వార్తలు, అభిప్రాయాలు, బజారు ధరలు, వాతావరణము, 7-45 క.వా. 8-00 వరప్రసాదము నాటిక (మద్రాసు నుండి రిలే) 8-30 ద్వితీయప్రణాళికలో విద్య: కేంద్ర డిప్యూటీ విద్యామంత్రి డా॥ శ. ఎమ్. శ్రీ మాలి ఆంగ్ల ప్రసంగం (ఢిల్లీనుండి రిలే) 8-50 కృష్ణరావ్ భూమ్‌కర్, బృందం: భజన్ 9-00 ఆం- వా, 9-15 ఉ. వా, 9-30 వేదిక్ కాల్‌కీ జీవన్ ఝాంకీ: కలాబౌర్ సాహిత్యప్రసంగం 9-45 ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి: వయోలిన్ 10-30 ప్రసారసమాప్తి.

విద్యా వేతనాలు

ఫోర్డు ధర్మ సంస్థ ప్రకటన

న్యూయార్కు, నవం 21

అంతర్జాతీయ వ్యవహారాల విషయంలోను, విదేశ వ్యవహారాలవిషయంలోను విద్యా వేతనాలిచ్చే కార్యక్రమాన్ని ఫోర్డు ధర్మ సంస్థవారు ఇటీవల ప్రకటించారు. ఈ కార్యక్రమ ప్రధానోద్దేశాలు రెండు. ఇందులో మొదటిది అంతర్జాతీయ సంబంధాలను బోధిస్తున్నవారికిగాని, పరిశోధనలు జరుపుతున్నవారికిగాని తత్సంబంధమైన విషయాలలో వారి సామర్థ్యం విస్తృతమయేటట్లు చేయడం. రెండవది సాంఘిక శాస్త్రాలవల్ల తత్సంబంధమైన విషయాలవల్ల అంతర్జాతీయ వ్యవహారాలను, విదేశ వ్యవహారాలను, మరింతగా అవగాహన చేసుకునేటందుకు ప్రోత్సహించడం, అంతర్జాతీయ సంబంధాలను గురించి ఇప్పుడు చదువుతున్నవారు గాని, బోధిస్తున్నవారుగాని ఈ కార్యక్రమంవల్ల సహాయం పొందవచ్చు. మరొక సాంఘిక శాస్త్రంలోకాని సమీపప్రాచ్యం ఆఫ్రికా, ఆసియా, సోవియెట్ యూనియన్, తూర్పు యూరపు ప్రాంతపు ఏదో ఒక దేశపు చరిత్ర లేక సంస్కృతిని గురించిగాని పట్టభద్రి విద్య నభ్యసించడానికి ఈ విద్యా వేతన మివ్వబడుతూంది.

శ్రీ జె. వి. కి ఘనస్వాగతం

సికింద్రాబాద్‌లో ఊరేగింపు

హైద్రాబాద్, నవం 20

ఢిల్లీనుండి యీ ఉదయం ఎక్స్‌ప్రెస్‌లో నగరానికివచ్చినన హైద్రాబాద్ పి. సి. సి. అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావుగారికి సికింద్రాబాద్ స్టేషన్‌లో అఖండ స్వాగత మివ్వబడింది.

శ్రీ నరసింగరావు గారితోపాటు హైద్రాబాద్ మేయర్ మహబుద్దీన్ అహ్మద్ ఖాన్, షాజహాన్ బేగం(ఎం. ఎల్. ఏ)లు కూడా తిరిగి వచ్చారు.

రైలు ప్లాటుఫారంమీదికి రాగానే నరసింగరావుగారిని ఆహ్వానించుకొనుటకు స్టేషన్‌లో చేరిన ప్రజానీకం 'తెలంగాణ జిందాబాద్' అనే నినాదాలుచేశారు. నరసింగరావు గారికి మహబుద్దీన్ అహ్మద్ ఖాన్‌కు పుష్పమాలలు వేయబడ్డాయి.

తత్పశ్చాత్ ఓపెన్ కారులో నరసింగరావుగారిని నినాదాలమధ్య సికింద్రాబాద్ నగర వీధుల్లో ఊరేగిస్తూ ఇంటికి కొనిపోయారు.

(ఎ-ఎన్-ఎస్)

ఆగ్రా హిందీ విద్యాలయము

హయిద్రాబాద్, నవంబర్ 21

హయిద్రాబాద్ హిందీ ప్రచార సంఘ కార్యదర్శి శ్రీ ఆంజనేయ శర్మగారు ఇట్లు వ్రాయుచున్నారు:

అఖిలభారత హిందీ పరిషత్తుపక్షమున ఆగ్రాలోజరుగుచున్న హిందీ విద్యాలయంలో హయిద్రాబాదు నివాసులైన ఇద్దరు హిందీ విద్యార్థులను తీసుకొనుటకు నిర్ణయించడమైనది. దక్షిణభారత హిందీప్రచార సభవారి ప్రవీణపరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థికి సీనియర్ తరగతిలో ప్రవేశము, నెలకు రు. 45 విద్యార్థివేతనము లభించగలదు. విశారదలో ఉత్తీర్ణులైన విద్యార్థికి జూనియర్ తరగతిలో ప్రవేశము నెలకు రు. 40 లు విద్యార్థి వేతనము లభించగలదు. విద్యాలయము నవంబరు 25 వ తేదీ నుండి 6 జూన్ 24 వ తేదీవరకు జరుగును. విద్యాలయంలో చేరదలచినవారు కార్యదర్శి, హైద్రాబాద్ హిందీ ప్రచారసంఘము, 327 సెకిందెన్సీరోడ్ హయిద్రాబాదు చిరునామాకు దరఖాస్తులను పంపవలెను-"

బొంబాయి అసెంబ్లీ స్వతంత్ర సభ్యులు

రాజీనామా ఇవ్వడానికికూడా సిద్ధంగాఉన్నట్లు ప్రకటన

బొంబాయి, నవంబర్ 21

బొంబాయిరాజధానిగా సంయుక్త మహారాష్ట్రం నిర్మించాలన్నకోర్కెననుసరించి బొంబాయి శాసనసభలోని ప్రతిపక్షసభ్యులు రాజీనామా ఇవ్వడానికి కూడాసిద్ధంగా ఉన్నట్లు నిన్న బహిరంగసభలో నాషీర్ భారువా (ఎం.ఎల్.ఏ) ప్రకటించాడు.

బొంబాయినగరాన్ని ప్రత్యేక రాష్ట్రంగా చేసేట్లయితే అన్నిప్రజాస్వామిక విధానాలద్వారా ఆందోళనసాగించబడగలదని ఆయనస్పష్టపరిచాడు. అసెంబ్లీలోని కాంగ్రెస్ సభ్యులు మౌనంపూనకుండా తమ అభిప్రాయాలను కచ్చితంగా వెల్లడించవలసిందని ఆయన కోరారు.

నేడు బొంబాయి నగరంలో జనరల్ సమ్మెజరుపవలసిందిగా వామపక్షాలు నిన్న విజ్ఞప్తి చేసినందున నగరం అంతటా తీవ్రమైన పోలీసుబందోబస్తుజరుపబడింది.

వ్యవసాయధరల విచారణసంఘం

నవంబరు 21 నుండి పర్యటన ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్ 21

ఆహార వ్యవసాయశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణప్పనాయకత్వాన వ్యవసాయధరల విచారణ సంఘం ఉత్తరప్రదేశ్, బొంబాయి, హైద్రాబాదు ఆంధ్ర రాష్ట్రాలలో పర్యటనకై నవంబర్ 21 వ తేదీన బయలుదేరి, డిశంబర్ 2 వ తేదీన ఢిల్లీకి తిరిగివస్తారు.

రాష్ట్రప్రభుత్వాల ముంతులతోనూ, ప్రభుత్వోద్యోగులతోనూ, వ్యవసాయధరల మార్పులకు సంబంధించిన సమస్యలనుగూర్చి చర్చించి, విచారణసంఘంవారు ఝాన్సీ, గుంటూరు, జగ్గయ్యపేట మార్కెట్లను సందర్శించి, నాల్గు రాష్ట్రాలలోనూ సాక్ష్యులను విచారిస్తారు. ఈ కమిటీలోని యితరసభ్యులు వీరు: డా॥ రామ్‌సుభాగ్‌సింగ్, ఎమ్. పి. శ్రీ ఎన్.టి. రాజా, ఆహారవ్యవసాయ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎల్- ఖై, ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి; శ్రీ రాతిలాల్ ఎమ్- గాంధి; శ్రీ జి- డి- ఖండేలాల్; రైల్వేబోర్డు జాయింటు డైరెక్టర్; శ్రీ ఎన్- సి- చౌదరీ, ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ, ఆర్థిక సంఖ్యాశాస్త్ర డిప్యూటీ సలహాదారు-

రైల్వే క్రాసింగుల వద్ద సుఖ ప్రయాణోపాయం

అక్రాన్ (ఒహయో) నవం 21

ఒహయోలోని రైలు క్రాసింగుల వద్ద రైలు పట్టాల చుట్టూ రబ్బరు మెత్తలు అమర్చబడ్డాయి. వీటికారణంగా మోటారు కారులు రైలు క్రాసింగులు దాటేటప్పుడు ఏ విధమైన కుదుపు లేకుండా వుంటుంది. ఈ రబ్బరు మెత్తలు అమర్చి ఇప్పటికి ఒక సంవత్సరంగడిచినా ఇప్పటి వరకూ ఇవి అరిగిపోయే సూచనేమీ కనుపించడంలేదు. ఈరబ్బరుమెత్తలు అమర్చడంవల్ల ఖర్చులు చాలా తగ్గుతాయి కూడానని రైల్వే అధికారులు భావిస్తున్నారు.

కలీ ఆహారవిక్రయం

యు. పి. లో పలువురికి శిక్షలు

లక్నో, నవంబర్ 21

ఉత్తరప్రదేశ్‌లో ఆహారపు కల్తీదారులు అధికంగాఉన్నట్లు గోచరిస్తున్నది.

ఆగస్టునెలలో కల్తీ ఆహారాన్ని విక్రయించినందుకు అనేకులను పోలీసులు అరెస్టుచేసి రు. 26 వేలుపెనాల్టీగా వసూలుచేశారు.

ఈ ఒక్కనెలలో 2781 నమూనాలు పరిశీలించబడ్డాయి. 610 ప్రాసిక్యూషన్లు జరిగాయి. 429 మందికి శిక్షలు విధించబడ్డాయి. ఈ శిక్షలు ఒకరోజునుండి ఆరుమాసాలకు గల ఖైదుశిక్షలు. (యు-పి-ఐ)

'విశాలాంధ్ర నిర్మాణ తీర్మానం అసత్యం'

సికింద్రాబాద్, నవం 20

రంగ్రేజు బజారు (సికింద్రాబాద్)లోగల జాతీయ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు వి. కేశవులు, యం. రాజయ్య బి. బాలయ్యగార్లు యీ దిగువ విధంగా వ్రాస్తున్నారు:

జాతీయ యువజన సంఘము "విశాలాంధ్ర ఏర్పడాలి" అని 17-11-55 నాడు తీర్మానము చేసినట్లు కొందరు సభ్యులు 19-11-55 వ ఆంధ్రజనత పత్రికలో ప్రచురించుట ఆశ్చర్యకరముగా నున్నది. ఏలయన కార్యవర్గ సభ్యులు ఈ విషయమై చర్చించలేదు- మరియు సంఘ సర్వ సభ్య సమావేశము యీ నిర్ణయము తీసుకొనుటకు యేర్పరచబడలేదు.

ఈ ప్రకటనవలన సంఘ సభ్యులందరు బాధ్యులుగారని ప్రజలకు తెలియపరచుచున్నాము."

ఆంధ్ర శాసనసభ

గుంటూరు, నవం 21

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం నివేదికపై ఆంధ్రశాసనసభ నవంబరు 25, 26 తేదీల్లో చర్చలు జరుపుతుందని ముఖ్యమంత్రి శ్రీ బి. గోపాల రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

బాగ్దాద్‌లో పాక్-ఆఫ్గన్ చర్చలు

చౌదరి మహ్మదలీ ప్రకటన

కరాచీ, నవం 2

పాకిస్థాన్ నిర్మాణానికి మొదటి నుంచీ ఆఫ్గనిస్థాన్ వ్యతిరేకంగానే ఉన్నదని విలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ పాకిస్థాన్ ప్రధాని చౌదరీ మహ్మదలీ తెలిపాడు.

చౌదరీ మహ్మదలీ బాగ్దాద్‌బడంబడిక రాజ్యాల చర్చల్లో పాల్గొనే నిమిత్తం బాగ్దాద్ ప్రయాణమై వెళ్ళాడు. బాగ్దాద్‌లో తాను పాక్-ఆఫ్గన్ సమస్యను చర్చిస్తానని కూడా ఆయన అన్నాడు.

బాగ్దాద్ సమావేశం నేడే ప్రారంభమౌతున్నది.

పాకిస్థాన్ రాజ్యాంగ నిర్మాణానికై కేంద్రంలో మ్యుస్లింలీగ్-యునైటెడ్ ఫ్రంట్ మిశ్రమపక్షం ఏర్పాటు చేసిన సంయుక్త కమిటీసిఫార్సుల్ని అవామీలీగ్‌కు తెలుపుతూ ఉండవలసిందిగా సుహ్రావర్దీ సూచించాడనీ తానందుకు అంగీకరించానని కూడా మహ్మదలీ అన్నాడు.

పాకిస్థాన్ ఫెడరల్ పద్ధతిన నడుస్తుందనీ తూర్పుబెంగాల్, పశ్చిమ పాకిస్థాన్‌లు రెండూ రెండు యూనిట్లుగా ఉంటాయనీ చౌదరీ మహ్మదలీ తెలిపాడు.

పశ్చిమ పాకిస్థాన్ అసెంబ్లీఎన్నికలు జనవరి మధ్యభాగంలో జరుగుతాయనీ అనటు నవంబరులో యీ ఎన్నికలు జరుగవలసి ఉన్నా యిగాని ఒకే యూనిట్ బిల్లులోని ఒక 'పొరపాటు'వల్ల అది సాధ్యపడడం లేదనీ చౌదరీ మహ్మదలీ ప్రకటించాడు. (యు. పి. ఐ)

హైద్రాబాద్ రాజధాని కాకపోతే విశాలాంధ్ర వద్దు

హైద్రాబాద్ ముఖ్యమంత్రి ప్రకటన: తిరిగి విశాలాంధ్ర వాదులకు కొత్తసమస్య

మైసూరు, నవం 21

హైద్రాబాద్ ముఖ్యమంత్రి డా॥ బూర్గుల రామకృష్ణరావుగారు ఇక్కడ నిన్న ఒక ప్రకటన చేస్తూ ఎట్టిపరిస్థితిలో తమకు విశాలాంధ్ర అక్కరలేదో తెలియజేశారు.

తాను హయిద్రాబాద్ రాజధాని అవుతుందంటే విశాలాంధ్ర కావాలన్నానుగాని, లేకపోతే విశాలాంధ్ర కావాలనేవాడిని కానని శ్రీ రావుగారు స్పష్టపరిచారు.

బళ్ళారితాలూకాలకోసంఆందోళన చేయవద్దనీ, బళ్ళారికోసం కన్నడిగులుఆందోళనచేస్తే కోలారుకోసం ఆంధ్రులు ఆందోళన చేయవద్దా అని డా॥ బూర్గుల రామకృష్ణరావుగారన్నారు. రెండుకర్నాటక రాష్ట్రాలవాదనను కూడా ఆయన ఖండించారు.

డా॥ రామకృష్ణరావుగారి యీ ప్రకటనలో తెలంగాణలోని విశాలాంధ్ర వ్యతిరేకతకు గల బలప్రభావం కన్పిస్తున్నది.

ఇటీవలగా కర్నూలులో ప్రారంభమౌతున్న విశాలాంధ్ర వ్యతిరేకోద్యమంవల్ల కూడా తిరిగి ఆంధ్ర రాజధానీ సమస్య ఉత్పన్నం కాగలదని తెలుస్తున్నది. కర్నూలునుండి రాజధాని తరలించడానికి రాయలసీమ ప్రజలుఅంగీకరించడంలేదు, హైద్రాబాద్ రాజధాని కాకున్నట్లయితే విశాలాంధ్రమేవద్దనేవాడిననిహైద్రాబాద్ ముఖ్యమంత్రి ప్రకటించడం వల్ల తిరిగి విశాలాంధ్ర వాదులకు కూడా ఒక సమస్య ఉత్పన్నమైందనీ అభిజ్ఞవర్గాలవారంటున్నారు:

బల్లారి సత్యాగ్రహం

ఇప్పటికి దాదాపు 180 మంది అరెస్టు

బళ్ళారి నవం 21

బళ్ళారి తాలూకాలను ఆంధ్రరాష్ట్రంలో కలుపరాదని కోరుతూ తుంగభద్ర కాలువ గట్లకు గండ్లుపెట్టడానికి సత్యాగ్రహంచేస్తున్న అఖండ కర్నాటక రాజ్య నిర్మాణ పరిషత్తుకు చెందిన 135 మందిని పోలీసు లిప్పటికి అరెస్టుచేశారు. వీరుకాక 20 వతేదీనమరో 4 గురు అరెస్టయ్యారు

ఈ ఉద్యమం నవంబరు 16 న ప్రారంభించబడింది.

డా॥ చెన్నారెడ్డి గారికి అఖండ స్వాగతం

వచ్చిన వెంటనే తెలంగాణ నాయకులతో సమాలోచనలు

హైద్రాబాద్, నవం 21

ఆహార వ్యవసాయ సంస్థలకు భారత ప్రభుత్వ ప్రత్యామ్నాయ ప్రతినిధిగా రోం నగరానికి వెళ్ళి యీ వేళనే హైద్రాబాద్ నగరానికి నిరిగివచ్చిన హైద్రాబాద్ తికి తిరిగివచ్చిన హైద్రాబాద్ వ్యవసాయ పునరావాస శాఖామంత్రి శ్రీ డా॥ ఎం. చెన్నారెడ్డిగారికి నాంపల్లి స్టేషన్‌లో అఖండస్వాగతం ఇవ్వబడింది.

రెండునేలమంది పౌరులు, ఎం. ఎల్. ఏలు, ఎం.పి.లు. విద్యార్థులు, తదితరులు నాంపల్లిస్టేషన్‌కు హాజరై యీ ఉదయం డా॥ రెడ్డి జిందాబాద్, తెలంగాణ రాష్ట్రం వర్ధిల్లాలి, అనే నినాదాలమధ్య డా॥ చెన్నారెడ్డిగారిని ఆహ్వానించుకొని పూల మాలలతో నింపివేశారు. హాజరైన వారిలో పి.సి.సి. అధ్యక్షులు శ్రీ జె.వి. నరసింగరావుగారు కూడా ఉన్నారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర నిర్మాణాన్ని కోరే ప్రముఖుల్లో ఒకరగు డా॥ చెన్నారెడ్డిగారు రోంలో ఉన్న సమయంలోనే ఢిల్లీలో తెలంగాణ భవిష్యత్తుపై ప్రధాన చర్చలు జరిగినవి.

డా॥ చెన్నారెడ్డి వెంటనే స్టేషన్ నుండి తమ బసకువెళ్ళి ఢిల్లీలో జరిగిన విషయాలనుగూర్చి తెలుసుకోడానికి తెలంగాణ నాయకులతో సమావేశాన్ని ఉపక్రమించారు.

25-11-55 శుక్రవారం గొప్ప విడుదల.

షాజాదా



తా॥ శీలారమణి, అజిత్, జానివాల్కర్, బేగంపార, క్రిష్ణకుమారి, అచలసహదేవ్, ఒకే పర్యాయము:-

జమ్ ఉద్

హైద్రాబాదు.

మినర్వా

సికింద్రాబాదు.

కమల్

హైద్రాబాదు,

మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్.

Trupix.



ద్విశక్తిగల

మోబిల్‌గ్యాస్

మీకు అధిక ఇంజను శక్తి నిచ్చును!

ఇది ఎగురుచున్న ఎర్రని గుర్రపు విహ్నముగల చోట దొరుకుతోంది

స్టాండర్డ్-వాక్యూమ్ ఆయిల్ కంపెనీ (కంపెనీ నత్యం దాయత పరిమితము)

V. 1944

క్రికెట్ పందెములు జరుగుచున్నపుడు

మీరు టీ లేక కాఫీతో సేవించునపుడు

బిస్కట్లు అనియే చెప్పవద్దు.

జే. బి. మంగారామ్

బిస్కట్లు చెప్పండి

అవి బలమును ఆనందమును ఇచ్చును.

18 వ సంయుక్త వారము.

(Cine.) ఆంధ్రియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

ఆర్. కె. ఫిలిమ్స్ 'శ్రీ 420'

తా:- రాజ్ కపూర్, నాదిర, నర్గిస్, నిమ్మి.

దిలీపాద్ — హైద్రాబాదు. 3 వ వారం.

అజంతా — సికింద్రాబాదు. 2 వ వారం.

సైదియా టాకీస్ — బాలంగాబాదు.

ప్రకాష్ టాకీస్ — గుల్బర్గా.

నేడు 2 ఆటలు:- 6-0, 9-30 గంl

నేటిరాత్రి — నేటిరాత్రి

హేమన్ గుప్తా వారి

"ఫైర్"

తా: గీతాబాలి, దేవ్ ఆనంద్, రాంసింగ్, గులాబ్,

రాయల్ — క్రిష్ణా — ప్యారమౌంట్

హయిద్రాబాదు. హైద్రాబాదు. సికింద్రాబాదు.

(Screen.) స్క్రీన్ రిలీజ్.

వారపు వ్యాపారరేటు

గుబ్బా బుచ్చయ్యగారిట్ వెంకటేశం కమీషన్ ఏజంటు

(కర్నూలు రేట్లు)

హైదరాబాద్ 21-11-55

1.0 శేర్లు పల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యంకొత్త	35-0-0	37-0-0
దొడ్డుబియ్యంపాత	35-0-0	40-0-0
సాంబర్లు	35-0-0	42-0-0
సాంబర్లు	44-8-0	40-0-0
నూకలు	2[illegible]-0-0	25-0-0
గొట్టెబియ్యం	28-0-0	30-0-0
వరంగల్ సాంబర్లు	52-0-0	55-8-0
కందులు పెద్దవి	45-0-0	46-0-0
కందులుచిన్నవి		42-0-0
మినుములు	45-0-0	47-0-0
లంకలు	29-0-0	3[illegible]-0-0
సెనగలు	28-0-0	30-0-0
బెల్లం	21-0-0	32-0-0
తెల్లజొన్నలు	22-0-0	23-0-0
మిరపకాయలు	100-0-0	180-0-0
పసుపు	180-0-0	200-0-0
పెనర్లు	31-0-0	39-14-0
ఉల్లిగడ్డలుకొత్తది	20-0-0	27-0-0
ఉల్లిగడ్డ పాతది	27-0-0	32-0-0
చింతపండు	25-0-0	3[illegible]-0-0
కుసుమలు	27-[illegible]-0	28-0-0
తెల్లనువ్వులు	6[illegible]-0-0	75-0-0
చిన్నయిలాతిపలుకుకొత్తది		45-0-0
ఇలాతిపలుకు చి॥(సం॥1 కి)		38-0-0
జోధనశక్కర(సం॥1కి)		37-8-0
ఆముదాలు	38-4-0	39-0-0
పెద్దకందిపప్పు		48-0-0
చిన్నకందిపప్పు	52-0-0	53-0-0
శనగపప్పు	34-0-0	36-0-0
పెసరపప్పు	52-0-0	56-0-0
మినుపపప్పు	60-0-0	75-0-0
లంకపిండి		39-0-0
ధనియాలు	97-0-0	99-0-0

12 శేర్ల మణుము

అల్లం	5-8-0	6-8-0
యాల్లిగడ్డ	3-12-0	5-0-0
వల్కునూనె		10-10-0

40 శేర్ల మణుము

నెయ్యి	100-0-0	120-0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాను. గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

అశోక యువజనసంఘం

సికింద్రాబాద్, నవం 21

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం వారి సిఫారసును ఆమూలాగ్రంగా ఆమోదిస్తూ కారబస్తీలోగల అశోక యువజన సంఘం ఒక తీర్మానం కావించింది. కర్నూలు చర్చలకు తెలంగాణ నాయకులు పోరాదని కూడా యీ తీర్మానంలో సూచించబడింది.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, నవం 21

ప్రారంభ ధర	34.24
ముగింపు ధర	34.24

గోలకొండ పత్రిక

చందా వివరములు

(ఆదివారపు సంచికతో సహా)

	రు. అ. పై
సంవత్సర చందా ...	25-0-0
అర్ధసంవత్సర చందా ...	13-0-0
మూడుమాసాల చందా ...	6-12-0
విడి పత్రిక ఆదివారం ...	0-1-6

ఇతర దినములు 1 అణా

ప్రకటన రేట్లు

కాలపు ప్రకటనలు:-

కా॥॥అంగుళం ఒకటికిం... రు.4/-

101 ట్రాక్టు ప్రకటనలు

కా॥॥ అం॥ పైబడిన ... 2-0-0

లోంట్రా స్థలము ఒకసంవత్సరంకోసం వినియోగించుకొనవలెను.

కర్టెట్ లీగల్, న్యూసిసిల్, ప్రాస్పెక్టసులు మొదలైన ప్రకటనలకు కాలం అంగుళం ఒకటికి రు. 6/- చొ॥॥ చార్జి చేయబడును. మొదటి సారికి 25% అదనము. మొదటి పేజీ కనీసము స్థలము 2 అం॥ X 2 కాలములు.

ఇయర్ పేనెల్స్

(సైజు 2X2 అం)

ప్రకటన ఒకటికి

క్యాలెండర్	... రు. 8/-
కాంట్రాక్టు	

కం॥కు కనీసం 25 ప్రకటనలు రు.6/-

మేనేజరు

గోలకొండ పత్రిక

హైదరాబాద్-(దక్కన్)

గ్రామ వార్తలు

ప్రత్యేక తెలంగాణమే మా అభీష్టం

భువనగిరి, నవంబరు 17

భువనగిరి తాలూకా కాంగ్రెసు కార్యవర్గం యీనెల 11 వ తేదీ ఉదయం 10 గంటలకు అధ్యక్షులవారి గృహములో సమావేశమై ఫజలీ కమిషన్ నివేదికను అభినందిస్తూ తెలంగాణమును ప్రత్యేక రాష్ట్రంగానే ఏర్పాటు చేయాలనిఏకగ్రీవంగా తీర్మానించినది. 32 గ్రామ కాంగ్రెస్ కమిటీలు ఫజలీ కమిషన్ సిఫార్సును అభినందిస్తూ ప్రత్యేక తెలంగాణ కావలయునని తీర్మానములద్వారా తాలూకా కాంగ్రెసు అధీసుకు తెల్పుచున్నట్లు తెలుస్తున్నది.

కూనావరం ఫిర్కా ప్రజల తీర్మానం

సుల్తానాబాద్ నవంబరు 15

సుల్తానాబాద్ తాలూకా కూనావరం ఫిర్కాలోని ప్రజలు నవంబరు 11 వ తేదీనాడు శ్రీ రామపురములో సమావేశమై ఫజలీ కమీషన్ నివేదికపై చర్చలుజరిపి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయమును గురించి తీర్మానము చేసిరి.

ఆంధ్ర తెలంగాణా రాష్ట్రములు ప్రత్యేక రాష్ట్రములుగా ఏర్పాటై సోదర రాష్ట్రాలు,పరితిగా అభివృద్ధి పొందగలవని ఈ సమావేశ తీర్మానంలో పేర్కొన్నది. రెండవ తీర్మానం ద్వారా ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని కోరబడింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రంతీసుకోరాదని తీర్మానించబడింది.

పదివేల ఆస్తి దోపిడి!

భువనగిరి, నవంబరు 17

భువనగిరి తాలూకా పర్వతాపురం గ్రామములో శ్రీ పెద్దవెంకట్రామారెడ్డిగారి గృహములో నవంబరు 11 తేదీనాడు సాయంత్రం 5 న్నర గంటలకు తుపాకుల యుక్తముగా దొంగలు ప్రవేశించి పదివేల రూపాయల ఆస్తిని దోచుకున్నారు. ఇట్టి సంఘటనను బీబీనగర్ సబ్రిజిస్ట్రారుగారికి తెలుపగా భువనగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబూరావుగారు ఎస్.ఐ.గారు కలిసి పోలీసు సిబ్బందితో దొంగతనం జరిగిన ప్రదేశమునకు వెళ్ళి మారువేషములతో పరిశీలించి ఉద్దెమత్తి గ్రామాలలో అనుమానముపై షరీఫ్‌ను పూడూరు గ్రామములో మల్లయ్యలను అరెస్టు గావించిరి. మరియొక అనుమానితుడు పరారీలో ఉన్నట్లు తెలుస్తున్నది. అనుమానముపై రాములు అనే వ్యక్తిని పట్టుకున్నారు. తదుపరి దొరికినసొమ్ము ఒక టువెల్ బోరు తుపాకి రోటాలతో సహా బీబీనగర్ పోలీసుస్టేషన్‌లో చేర్చిరట్లు తెలుస్తున్నది.

చండూరు విద్యార్థుల సమ్మె

చండూర్: నవంబర్ 13

ఈరోజు చండూరు జాతీయ విద్యార్థి సంఘముతరపున తెలంగాణా ప్రత్యేక రాష్ట్రము కావాలని 350 మంది విద్యార్థులు సమ్మెచేశారు. తరువాత విద్యార్థులందరితో ఒక గొప్ప ఊరేగింపు జరిగింది. దిక్కులు పిక్కటిల్లేలట్లుగా 'తెలంగాణా ప్రత్యేకరాష్ట్రం' కావాలని నినాదాలు చేయబడినవి తరువాత బహిరంగ సభలో ప్రవేశపెట్టిన తెలంగాణా రాష్ట్రము కావాలనే తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

పాఠశాలభవన ప్రారంభోత్సవం

రేగోడు, నవంబర్ 13

ఆందోలు తాలూకా రేగోడు గ్రామమున లోకల్ డెవలప్‌మెంటు సీక్రమునుండి పాఠశాల భవననిర్మాణముజరిగినది. పాఠకభాగము 2500 రూపాయలు ప్రజలు ఈభవననిర్మాణమునకు ఒసగియున్నారు.

నవంబర్ 16 వ తేదీన శ్రీ వెంకట రాజేశ్వరజోషి గారిచే ఇట్టి భవన ప్రారంభోత్సవము జరుపబడినది.

విశాలాంధ్ర మా అభిమతం కాదు

వరంగల్: నవం 19

"విశాలాంధ్ర ప్రజాభిమతం గాదు, తెలంగాణా రాష్ట్రవాదన ఈనాటిది కాదు పదేపదే తెలంగాణ యావత్ ప్రజానీకం తమ ఏకైక కోరిక ప్రత్యేక తెలంగాణమని చాటారు. విశాలాంధ్రలో తమకు న్యాయమైన పరిపాలన జర్గదనే అభిప్రాయం, అభిమతం చిరకాలంగా మాలో ఏర్పడియుంది.

విశాలాంధ్రకాక పూర్వమే ఆంధ్రులచేత అన్నివిధాలా తిరుక్షారం చేయబడిన మేము ప్రస్తుతములో విశాలాంధ్రను కోరటంలేదు. తెలంగాణా ప్రజలమైన మేము ప్రత్యేక తెల్లురాష్ట్రానికే స్వాగతం సుస్వాగతాలు చెప్పగలము. మాఅభిమతాన్ని కాలదన్ని విరుద్ధంగా ప్రజలకు తీర్పు ఇవ్వబోకండి. తద్వారా దేశంలో ఉద్భవించే అశాంతులకు బాధ్యులు మీరే అని "వంగపాడులో జరిగిన కిసాన్ కాంగ్రెస్ సమావేశం తీర్మానించింది.

(ఆచార్య)

జోగిపేట ప్రజల వాంఛ

జోగిపేట, నవం 17

నవంబరు 17 వ తేదీ గురువారము నాడు స్థానిక దుకాణములన్నీ తెలంగాణావట్ల సానుభూతి సూచకముగా పూర్తిగా మూసి వ్యాపారం మానుకొన్నవి. సాయంత్రం మూడు గంటలకు స్థానిక తాలూకా కాంగ్రెస్ కార్యాలయమునుండి అన్ని పార్టీల ప్రజా సమూహములో బ్రహ్మాండమైన ఊరేగింపుగా "ప్రత్యేక తెలంగాణా కావాలి" "విశాలాంధ్ర అక్కరలేదు" నినాదములు మిన్నుముట్ల గ్రామమధ్యగల గాంధీజీ టవర్ వద్ద చేరి శ్రీ సంగమేశ్వర్ "సంగం"గారి అధ్యక్షతలో బహిరంగసభ జరుపబడి "ప్రత్యేక తెలంగాణ" ఫజలీ సిఫారసు ప్రకారము వెంటనే అమలు జరుపుట ప్రజలకు ప్రతి దృక్పథము నుండి లాభదాయకమని మొకతీర్మానము శ్రీ బి. లక్ష్మణ ప్రసాద్ ఆర్యగారు ప్రవేశపెట్టగా శ్రీ పట్టూరి నారాయణ, శ్రీ ఎం. రుక్నొద్దీన్ వకీలుగారలు సవిస్తరముగా వ్యాఖ్యానింపుచు హృదయ పూర్వకంగా ప్రజలంతా ఆమోదింపవలసిందిగా యీ తీర్మానమును బలపరిచిరి. అధ్యక్షోపన్యాసానంతరం ప్రజలు "వీర తెలంగాణ జిందాబాద్" నినాదాలతో తీర్మానమును ఒప్పుకొనిరి. శాంతియుతంగా సభ సమాప్తమయ్యెను.

కరీంనగరం జిల్లాలో భూదాన యజ్ఞము

కరీంనగరం, నవం 13

నవంబర్ 8వ తేదీనుండి కరీంనగరం జిల్లా భూదాన యజ్ఞసమితి సభ్యులు శ్రీ బి. వెంకటరామారావు బసవాపురం, పోరెడ్డిపల్లె, నాగసముద్రాల, ఆరెపల్లె, పెద్దసముద్రాలలో పర్యటించగా (55) యకరములభూమి లభించినది.

ఇంద్రనీలపు రాతితో ఐసెన్‌హోవర్ విగ్రహం

వాషింగ్టన్, నవం 21

ఇంద్రనీలపు రాతితో తయారు చేయబడిన ప్రసిడెంట్ ఐసెన్‌హోవర్ విగ్రహం ఒకటి ఇటీవల వాషింగ్టన్‌లో ప్రదర్శించబడింది. ఇలా ఐసెన్‌హోవర్ విగ్రహం చెక్కబడిన ఇంద్రనీలపు రాయి ప్రపంచంలోకల్లా పెద్దది. కాలిఫోర్నియాలోని ఒక నగల వ్యాపార సంస్థవారు ఈ విగ్రహాన్ని తయారు చేశారు. ఈ సంస్థవారు ఇంతవరకు ముగ్గురు అమెరికన్ ప్రెసిడెంట్‌ల ఇంద్రనీలపు విగ్రహాలను మాత్రమే తయారుచేశారు. వారు- వాషింగ్టన్, లింకన్, ఐసెన్‌హోవర్.

ఈ విగ్రహం విలువ 2,50,000 డాలర్లకుపైగా వుంటుందని నిర్ణయించబడింది. ఈ విగ్రహం 2/1/2 అంగుళాల పొడవు, 2/1/4 అంగుళాల వెడల్పు, 2/1/13 అంగుళాల ఎత్తు వుంది బరువు 1,444 కారట్లు, 2,097.5 కారట్ల బరువుకల ఇంద్రనీలాన్ని తొలిచి ఈ విగ్రహం తయారు చేయబడింది. దీనిని నిర్మించిన శిల్పి హెరీడెరెయిన్.

విద్యార్థులపై నిందారోపణ

విద్యార్థి నాయకుని ప్రకటన

వరంగల్, నవం 19

వరంగల్ విద్యార్థి యూనియన్ కార్యాలయం కన్వీనర్ శ్రీ యన్. కొండలరావుగారిట్లు వ్రాస్తున్నారు:

"నవంబరు 18వ తేదీ శుక్రవారం నాటి ఒక స్థానిక తెలుగు దినపత్రికలో (గోలకొండ కాదు) స్వార్థం కోసం విద్యార్థుల దుర్వినియోగం వరంగల్ 'తెలంగాణా' ఉద్యమం నిజస్వరూపం" అను శీర్షికతో ప్రకటింపబడిన వార్త ఇక్కడి విద్యార్థి లోకంలోనూ, ప్రజా హృదయంలోనూ గొప్ప సంచలనం కలుగజేసినది. ఆ వార్తలో ప్రకటింపబడిన విషయము లన్నియు సత్యదూరములని ఇందుమూలముగా నేను ప్రకటించు చున్నాను.

వరంగల్‌లోవిశాలాంధ్రవాదులు లేనేలేరని నేననను. కాని అట్టివారి సంఖ్య అత్యల్పము. ఎస్. ఆర్. సి. రిపోర్టును చూచినతర్వాత ప్రత్యేక తెలంగాణ కాబోతుందని తెలిసి ఇక్కడి చాలామందిప్రజలు, విద్యార్థులు సంతోషించారు. కొందరు ఫోటో,మోటా నాయకుల ప్రకటనల వలన వరంగల్ విద్యార్థి లోకంలోనూ, ప్రజలలోనూ ఒకవిధమైన సంచలనం కలిగింది. దానికితోడు ఆంధ్ర నాయకులతో చర్చలు జరిపినతర్వాత వారి మాటలకు లొంగినట్లున్న శ్రీ బూర్గులరామకృష్ణారావుగారిపత్రికా ప్రకటన ఇక్కడివారిపై ఇంకను వ్యతిరేకభావం కలిగించినది. అందుకే శ్రీ బూర్గులవారు ఒకటవ నవంబరుకు ఇక్కడికిరాగా వారికి నల్ల జండాలతో స్వాగత మివ్వడం జరిగినది. వారికి "ప్రత్యేక తెలంగాణము" కావాలంటూఒక మెమొరాండమును సమర్పించారు. ఇక ప్రజలు ఆనాడు కొట్లనుమూసివేసి వచ్చినవారికి తమ నిరసన తెలియచేశారు. ఇదిఅకస్మాత్తుగాజరిగిన సంఘటన. ఈ విషయాన్ని కొందరుపత్రికలు తప్పుగా ప్రకటించినవి.

తర్వాత శ్రీచెరుకు కాంతయ్యగారి అధ్యక్షతన "ప్రత్యేక తెలంగాణ సమితి" ఏర్పాటయినది. ఈ సమితి ఏర్పడడంలో విద్యార్థుల సహాయంగాని, లేకసమితిద్వారా విద్యార్థులు ప్రోత్సహింపబడడంగాని ఏమియు జరుగలేదు. ఈసమితి కొన్ని సమావేశములు జరిపి "ప్రత్యేక తెలంగాణ" కావలయునని ప్రభుత్వానికి తీర్మానముల నంపినది. అటులనే పట్టణములోని "మర్చెంట్స్ అసోసియేషన్, లేబర్సు అసోసియేషన్" లాంటివికూడా ప్రత్యేక తెలంగాణ కావాలంటూ తీర్మానించినవి.

ఢిల్లీలో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ కూర్చుని యస్. ఆర్. సి. రిపోర్టును పునః పరిశీలిస్తుందని విని విద్యార్థులు అంతకుముందే సత్వర విశాలాంధ్రస్థాపనపట్ల తమ వ్యతిరేకతను తెలియజేయడానికి భారీఎత్తున జిల్లా మొత్తంపై హర్తాల్ జరుప నిశ్చయించిరి. అందుకైఒక చర్యాసమితి కూడా స్థాపింపబడినది. ఆ సమితి ఆధ్వర్యమున7వ తేదీన హర్తాల్ జరుపబడినది. ప్రభుత్వానికి మెమొరాండములు పంపబడినవి. యాక్షన్ కమిటీలోనున్న ఇరువదిమంది సభ్యులూ విద్యార్థులే అనటంనం తియిది. కాని పత్రికా ప్రకటనలు ఇందుకు వ్యతిరేకంగా నున్నవి.

ఇట్లు విద్యార్థులు చేస్తున్న ఈ పవిత్ర కార్యాన్ని నిందించుచున్న అల్పసంఖ్యాక విద్యార్థులు ఇక్కడి కాలేజీలో, హైస్కూళ్ళలో నున్నారన్న విషయం నాకు తెలుసును. అటువంటి విద్యార్థులే మంత్రుల మన్నన లందుకొని వారి కార్లలో తిరుగుతారు. ఇట్లు తిరుపులై తెరవెనుకయుండి నాయకులచేతిలో కీలుబొమ్మలైన విద్యార్థులు పూర్తి వరంగల్ పట్టణమును రిప్రజెంటుచేసినట్లు మాట్లాడడంలోను, వారి మాటలే వేదవాక్కులవలె స్వీకరించిన పత్రికా ప్రకటనలోనూ మహా తెలివి గోచరిస్తూంది. ఇక్కడి విద్యార్థులపై పరనాయకులయొక్కగాని, ఎక్స్‌ట్రూడెంట్సుయొక్కగాని ఏమాత్రం ప్రభావం లేదని నేను ఘంటాపథంగా చెప్పుచున్నాను.

కావున ఇప్పటినుండైనా నక్రమమైనవి, ఆధారముకల్గియున్న వార్తలనే ప్రకటించి ప్రజాస్వామ్యంలో లభించిన పత్రికా స్వాతంత్ర్యమును సార్థకం చేసుకోగలందులకు ప్రార్థిస్తున్నాను.

ఆంధ్ర నాయకులకు శ్రీ జె. వి. విజ్ఞప్తి

"శాంతియుతంగా ప్రత్యేక తెలంగాణ నిర్మాణానికి దోహదపడండి"

హైద్రాబాద్, నవంబర్ 21

కర్నూలుచర్చలకు పోవలసిఉన్న తెలంగాణనాయకులు శ్రీ జె- వి- నరసింగరావు, శ్రీ కొండావెంకటరంగారెడ్డి, శ్రీ డా॥ ఎం- చెన్నారెడ్డిగార్లు తాము చర్చలకై కర్నూలుకు రావడంలేదని ఆంధ్రనాయకులకు తెలియబరిచారు- కర్నూలు చర్చలకు సుముఖంగాఉన్న ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారుమాత్రం మైసూరునుండి కర్నూలుకు చేరనున్నారు-

హైద్రాబాదు పి- సి- సి- అధ్యక్షుడు శ్రీ నరసింగరావుగారు తాను కర్నూలు చర్చలకు హాజరుకామని తెలుపుతూ తెలంగాణా అత్యధిక ప్రజావాంఛయగు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర నిర్మాణాన్ని శాంతియుతంగా జరిపించేందుకు తోడ్పడవలసిందిగా ఆంధ్రనాయకులను కోరారు- ప్రజలు విశాలాంధ్రనేకోరినప్పుడు కర్నూలుచర్చలు అనవసరమని శ్రీ జె-వి- ఆంధ్రనాయకులకు తెలిపారు-

కర్నూలు చర్చలకు తెలంగాణ నాయకులు హాజరుకాకపోవడంవల్ల పరిస్థితి విచిత్రంగా తయారై తిరిగి తెలంగాణభవిష్యత్తునుగూర్చిన రాజకీయరంగం ఢిల్లీకి మారగలదని అభిజ్ఞులు అనుకుంటున్నారు- ఇక పోతే యీవిషయంలో మరేదైనా సూచన కాంగ్రెసు హైకమాండ్‌నుండి రావలసి ఉంటుంది- (యు- పి- ఐ)

ద్వితీయ ప్రపంచ సంగ్రామచరిత్ర

రచనానాల్గుసంపుటాలప్రచురణ సంపూర్తి

న్యూఢిల్లీ, నవంబర్ 21

ద్వితీయ ప్రపంచ సంగ్రామానికి సంబంధించిన చరిత్ర సంపుటాలు ఒక్కటితప్ప అన్నీ పూర్తిచేయబడినట్లు లోకసభలో ఒక ప్రశ్నకు రక్షణశాఖామంత్రి శ్రీ మహావీర్ త్యాగి జవాబిచ్చారు- ఇందులో నాల్గునంపుటాలు ప్రచురింపబడ్డాయి- ఈ సంపుటాల తయారీలో కొందరు బ్రిటిష్ వారు కూడా సాయపడ్డారు- అన్నిమిత్రరాజ్యాల వారూ ముక్తకంఠంతో సత్యమేనని ఒప్పుకున్న అంశాలూచరిత్రమాత్రమే ఇందు చేర్చబడ్డాయని శ్రీ త్యాగి అన్నారు- (యు- పి- ఐ)

వరంగల్ ప్రదర్శనలు

ఐ. జి. పి. ప్రకటన

హైద్రాబాద్, నవం 21

నిన్న వరంగల్ నగరంలోజరిగిన ప్రదర్శనలను గూర్చి ఐ. జి. పి. శ్రీ శివకుమార్‌లాల్ నేడొక ప్రకటన చేస్తూ విశాలాంధ్రనదస్సునువిచ్ఛిన్న పరచడానికి 4 నుండి 5 వేల మంది వరకూ గల విద్యార్థులు ప్రయత్నించగా పోలీసులు పారద్రోలారనీ, వారు వెళ్లిపోతూ రాళ్ళు రువ్వగా అరడజనువరకూ పోలీసులు గాయపడ్డారనీ తర్వాత వారు కాంగ్రెస్ ఆఫీసుమీద దాడిచేసి కొంత ఫర్నిచర్ నాశనం చేశారనీ తెలిపారు.

నిన్న సాయంత్రం 2 నుండివరంగల్ లో 144 వ సెక్షన్ అమలు జరుపబడింది. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని ఆయనఅన్నారు. (యు. పి. ఐ)

పాల్వంచ బ్రాంచి పాఠశాల

పాల్వంచ, నవం 15

పాల్వంచ కేంద్రమునకు ఒక మైలులోపునున్న సీతారామపట్టణంలో జిల్లావిద్యాశాఖాధికారుల అనుమతి తీసుకొని ఇద్దరు పనిచేయుచున్న శ్రీయన్. యల్. నర్సయ్యను ఉపాధ్యాయునిగా ఏర్పాటుతో ఒక బ్రాంచి స్కూలును ఏర్పాటు చేసిరి. ఇందుకుగాను ఆ గ్రామస్థులందరు శ్రద్ధతీసుకొని కొనుకనుంచి ప్రత్యేకం యిల్లుకట్టించే పద్ధతిలో ప్రస్తుతమొక ఖాళీయిల్లును యిచ్చిరి. దీని యొక్క ప్రారంభోత్సవము 10-11-55 తేదీ సాయంకాలము ఈ రేంజి డిప్యూటీ విద్యాశాఖాధికారులైన శ్రీ డి. సూర్యనారాయణరావుగారు విచ్చేసి అతివైభవముగా జరిగించిరి. పైకులెల్లరు పాఠశాలను చక్కగా అలంకరించిరి. 42 మంది పిల్లలను శుభరగతిలో ప్రవేశపెట్టిరి.

రాయలసీమనుండి

(1 వ పేజీ తరువాయి)

కారణమేమన ఎవరు ఎవరికి హామీలివ్వవలయును? ఎందుకివ్వవలయును? ఇచ్చే పెద్దలు రాబోవు ఎన్నికలలో తామే రాగలమని నమ్మకమున్నదా? వేరేవారువస్తే ఈవాగ్దానాలు, ఒడంబడికలు అమలుజరుపుటకు గ్యారంటీఏమి? గ్యారంటీ ఉండే పక్షంలో ఒక్క తెలంగాణా వారికే నావాగ్దానాలు? రాయలసీమగతిఏమిటి?

తెలంగాణా ఎనిమిది జిల్లాలు, కోస్తాజిల్లాలు ఏడు. ఇంచుమించు సమానసిష్పత్తి గలవి. రాయలసీమ అయిదుజిల్లాలు మాత్రమే. మైనార్టి వీరిది వీరికెవరు వాగ్దానాలివ్వవలసిన అవసరములేదా? ద్వితీయపంచవర్షప్రణాళికమేరకు అన్నిజిల్లాలకు సమానంగా అభివృద్ధి పథకాలమలు జరుగుటవల్ల రాయలసీమకు ప్రత్యేక హామీలవసరం లేదనువాదము పెద్దలు లేవదీసినచో, తెలంగాణాకు కూడా ఇదేవాదము వర్తింపదా? సమాన నిష్పత్తిగల రెండు ప్రాంతాల ప్రతినిధులు ఒకరినొకరు సంతృప్తిచేశాననసభలో సహకరించు కొనుటసహజము. అట్టియెడ రాయలసీమఎవరి దృష్టిలో నుండజాలని ప్రమాదమేర్పడుటకూడాసహజముగాదా? రాజధానినగరమైన కర్నూలుగతేమిటి? ఉట్టికి స్వర్గానికిలేని త్రిశంకుస్వర్గం గతిలో దీనిని విడిచిపెట్టుటేనా, లేక జరుగుచుండిన అభివృద్ధికి భంగంలేని పద్ధతులేమైనా ఆలోచించారా? తుంగభద్రనదిపై, హంద్రినదిపై బ్రిడ్జిలు, విమానాశ్రయము మొదలగు ముఖ్యమైన అభివృద్ధిపనులు జరుగునా? నిర్మించిన భవనములు ఆఫీసులగతేమిటి? రాయలసీమ అభివృద్ధికి కావలసినపనులు అమలుజరుపుటకు గ్యారంటీ ఏమి? నిర్దేశ్వరం ప్రాజెక్టుకు అంగీకరింతురా? నందికొండతో తృప్తిపడుదురా? విశాలాంధ్రకు రెండు హైకోర్టులుండిన తప్పులేదు. గుంటూరులో యుండిన హైకోర్టు ఉండవచ్చునను అభిప్రాయమును ముఖ్యమైన పెదలు కొందరు చెప్పుచున్నప్పుడు రెండురాజధానులుండుట తప్పేమిటి? కర్నూలులో రెండవ రాజధానిఉండుటలో దోషమేమిటి? కర్నూలులో పెట్టబోయే ఖర్చు మొత్తమును తెలంగాణాఅభివృద్ధికి వినియోగించెదమని తెలంగాణానాయకులకు మనపెదలు చెప్పినట్లుల పత్రికలలో నున్నది అది అన్యాయము కాదా, రాజధాని తరలించిన తదుపరి అధ్వాన్న పరిస్థితులేర్పడే కర్నూలుఅభివృద్ధికే ఆమొత్తము నెందుకు ఖర్చుపెట్టరాదు?

మొదలైన విషయములకు తగిన సమాధానములు ప్రజానీకమునకు నచ్చచెప్పి, నమ్మకము కలిగించిన తర్వాతగాని విశాలాంధ్ర) విషయంగాని, ఒడంబడికల విషయంగాని ఆలోచించుట సమంజసమనియు, లేనిచో చాల అనర్థములకు హేతుభూతులగుదురనియు, దూరదృష్టిగలిగి అంచర కుప్రయోజనకరంగా ప్రవర్తింతురనియు కోరుచున్నాము.

తెలంగాణా నాయకులు కూడా ఈ సత్యాన్ని గుర్తించి, తమతోపాటు వెనుకబడిన రాయలసీమ భవిష్యత్తును గూడా దృష్టిలో నుంచుకుని, తమ భద్రతలతోపాటు రాయలసీమ భద్రతలకు తగుహామీని ఒడంబడికలను ఏర్పాటుచేస్తూ తెలంగాణా ప్రజాభిమతాన్ని నిర్లక్ష్యముచేయక ఏలాటి ఉద్దేశ్యాలు, అనర్థాలు కలుగనివిధంగా మెలగుదురుగాక యనియు, ఏదో పెద్దలు వత్తిడిచేశారు గదాయని అంగీకారము తెలిపి, అన్నలుకార్యాన్ని అంతంచేయక అనుకూలమైన పద్ధతిని అనుకరింతురని కోరుచున్నాము."

గోవా స్వాతంత్ర్య సమరంలో అసువులర్పించిన రామం, జగన్‌ల (విద్యార్థులు) స్మారకనిధికై

23-11-55శనివారంరాత్రి గం. 8 లకు సిటికాలేజీహాలులో రెవెన్యూమంత్రి శ్రీ రంగారెడ్డిగారి అధ్యక్షతన, అమర్ ఆర్ట్ థియేటర్సు (హాయిదరాబాదు) వారిచే "మత సామరస్యంకోసం ఆత్మబలిదానం చేసిన పూజ్య బాపూజీకి" ఆచార్య 'ఆత్రేయ' అంకితమొనర్చిన "ఈనాడు" (నాటకము) ప్రదర్శింపబడును. ఇంకాఆర్.టి.డి.ప్రయివేటు స్కూలు బాలికాబృందంచే నృత్య ప్రదర్శనములు కలవు. 17-11-55 నుండిరామకృష్ణాకేఫ్. (ఆబిడ్‌రోడ్డు) వద్దను, 23-11-55 సా॥ 6 గంటల నుండి సిటీకాలేజి ఆవరణలోను టిక్కెట్లు అమ్మబడును.

రాష్ట్రాల నిర్మాణం

(1 వ పేజీ తరువాయి)

జి. జోర్డా: కాంగ్రెస్ కమాండు అన్ని విషయాలూ చర్చించేఉంచింది కావున పార్లమెంటుచర్చలు లాంఛన ప్రాయాలన్నమాట.

అధ్యక్షుడు రాధాకృష్ణ: కాంగ్రెస్ హైకమాండ్ విషయము ఇక్కడ ప్రసక్తి లేదు. ఈప్రశ్న కూడదు.

ఘాపీర్ సుప్త: ప్రభుత్వ ప్రధాన వ్యక్తులు కొందరు కాంగ్రెస్ కార్యవర్గసభ్యులు కావున కార్యవర్గం నిర్ణయాలకు ప్రభుత్వం బాధ్యత వహించదా!

పంత్: పార్లమెంటుకు మేము బాధ్యులము.

కిషన్‌చంద్: ఏప్రజాస్వామ్య దేశంలో పార్లమెంటు చర్చలకన్న ముందుగానే పార్టీ కార్యవర్గంఆ దేశాలనిస్తుంది? ఎక్కడైనా ఉందా?

పంత్: అన్నిదేశాల్లో అన్నివిషయాలమీద అన్నిపార్టీలు అభిప్రాయాలు ఇస్తాయి.

సుప్త: కాంగ్రెస్ కార్యవర్గనిర్ణయాలుఆధారంగా నిర్ణయాలుజరుగుతవా?

పంత్: ఏదీ ఆధారం కావు. చర్చించేటప్పుడు, నిర్ణయాలు తీసుకొనేప్పుడు సరైన సమయంలో అన్ని పక్షాలు, సంస్థల అభిప్రాయాలూ ఆధారం కావించుకోబడుతాయి. ప్రస్తుతానికిరాష్ట్రాల పునర్నిర్మాణం శాంతియుతంగా జరిగే వాతావరణాన్ని సృష్టించుడని మా త్రిమేరాష్ట్రాలకు కేంద్రం ఆదేశమిచ్చింది.

శ్రీ. కె. రాజమల్లు

హైద్రాబాద్, నవం 21

బెల్లంపల్లి బొగ్గుగని కార్మికుల సమ్మెను మేనేజిమెంటు మరియు కార్మికులమధ్య సామరస్యపూర్వకమైన పరిష్కారాన్ని సాధించుట ద్వారా వివరింపచేయుటకై నిరాహారదీక్షను పూనిన కె. రాజమల్లు ఎం.ఎల్.ఎ.ను ఆత్మహత్యకు పాల్పడుతున్నాడనే ఆరోపణపై పోలీసులు అరెస్టుచేశారు. వీరికి పోలీసులు గ్లూకోసునీళ్ళు ఇచ్చారు. తర్వాత జైలుపై వదలివేయబడినారు. (ఎ.ఎన్.ఎస్.)

శ్రీ టి. అంజయ్య

హైద్రాబాద్, నవం 21

డాక్టర్ చెన్నారెడ్డిగారు స్టేషన్‌లో దిగగానే అఖండ మయిన స్వాగతాన్ని యిచ్చిన వారిలో ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షులు తదితర ఇన్‌టక్ కార్యకర్తలు కలరు. వీరు మిగతా వారితోపాటు చెన్నారెడ్డిగారిని పూలమాలతో అలంకరించారు. తెలంగాణా రాష్ట్రాన్ని కోరుతూ నినాదాల చేశారు.

శాంతియుత సహజీవనం

(1వ పేజీ తరువాయి)

వని అన్నారు. రాధాకృష్ణన్ ఇలా అన్నారు:

పంచశీల సూత్రాలు అంతతేలికగా చేసుకొనుటకు వీలులేదు. ప్రపంచం నిర్మాణాత్మకంగా శాంతియుతంగా మనగలుగుటకు ఈసూత్రాలే ఆధారభూతములు. సమితి నిబంధనావళిని లేక పంచశీలసూత్రముల అంగీకరించినంత మాత్రముననే ప్రయోజనముండబోదు. వీటిని మనస్ఫూర్తిగా అనులుపరుచవలెను. 1917 అక్టోబర్ విప్లవంతర్వాత భారత దేశానికి సోవియట్ నాయకుల ఆహ్వానించి గౌరవం లభించినందుకు మేము చాలా సంతోషిస్తున్నాం. సోవియట్ దేశఅభివృద్ధి గమనాన్ని భారతీయులమైన మేము చాలాఆసక్తితో గమనిస్తున్నాము. భారతదేశం తన సమాజాన్ని సోషలిస్టు పద్ధతిలో పునర్నిర్మించుకొన ప్రయత్నిస్తున్నది. ఆశయం ఒకటైనా మార్గాలు వేరుగా ఉండటం సహజం. అహింసాత్మకంగా శాంతియుతంగాప్రజాస్వామికంగా పదిహేనువిండ్లలో ఈ ధ్యేయాన్ని భారతదేశం అందుకోదలుస్తున్నది.

కృశ్చేవ్ ప్రసంగం

నేడు పార్లమెంటు ఉభయసభ్యులసమావ